కర్నూలు | నంద్యాల
వార్త
12 ఫిబ్రవరి, 2025 బుధవారం పేజీలు 4

## కాలి నడక మార్గంను పరిశీలించిన.. సర్వోన్నతాధికారి



**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే కాలినడక మార్గంను మంగళవారం నాడు నంద్యాల జిల్లా సర్వోన్నతాధికారి రాజకుమారి, ఎస్పీ ఆధిరాజ్‌సింగ్ రాణా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటవిమార్గంలోని తుమ్మలబైలు, పెచ్చేరువు, నాగులూటి గూడేం, వెకాపుర వరకు వచ్చే ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే అంశాలపై సంబందిత అధికారులను ఆదేశించారు. ఈక్రమం లోనే భక్తులకు అటవిమార్గంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర క్నొన్నారు. 12 ప్రదేశాలలో భక్తులకు సౌకర్యార్థం త్రాగునీరు, షేడ్లు, బోజన వసతి, వైద్య సదుపాయం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం తీసుకుంటుందని తెలిపారు. అటవిమార్గంలో భక్తులు అస్వస్థతకు గురిఅయితే వారికి వైద్య సహాయం అందించేదుకు అంబులేన్స్‌లు, ఇతర వైద్య పరికరాలను సిద్దంగా ఉంచుకునేలా వైద్య సిబ్బందికి అదేశించినట్లు తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దాదాపు 8 నుండి 10 లక్షల మంది భక్తులు రానున్న నేపధ్యంలో ఎలాంటి తోక్కిసలాటలు లేకుండా పటిష్ట ప్రణాళిక రూపోందించుకుని ఆమేరకు వసతులు కల్పిస్తునట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేసి విష్ణుచరణ్, దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు, డిఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్ తదితరలు పాల్గోన్నారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు

**: యాక్సిడెంట్ స్పాట్ లలో పటిష్ఠమైన జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**

ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు మానవతా కోణంలో ఆలోచించి సమన్వయంతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులను ఆదేశించారు.. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవే ల్లో నిబంధనల ప్రకారం సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్స్ తదితర చర్యలు తీసుకున్నారా లేదా అన్ని జాతీయ రహదారులపై సంబంధిత శాఖల అధికారుల టీమ్ తో వెళ్లి పరిశీలించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు..వారం, పది రోజుల్లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..నిబంధనల ప్రకారం చర్యలు లేకుంటే, వాటిని ఏర్పాటు చేసేలా నేషనల్ హైవే ఉన్నతాధికారుల దృష్టికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు.. ఇప్పటి వరకు నేషనల్ హైవే ల పై 37 బ్లాక్ స్పాట్లలో ఏర్పాటుచేసిన సైన్ బోర్డులు రంబుల్స్ ట్రిప్స్ స్పీడ్ బ్రేకర్లు తదితర చర్యలకు సంబంధించిన ఫోటోలను పంపించాలని కలెక్టర్ ఆదేశించారు..నేషనల్ హైవే రహదారుల్లో భద్రతా చర్యలు తీసుకుంటున్న విధంగా ఆర్ అండ్ బి రోడ్లసి జరిగే ఆక్సిడెంట్ స్పాట్ ప్రదేశాల్లో కూడా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. కోడుమూరు రోడ్ లో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి, వాటి నివారణకు ఏమి చేయగలమో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు. ప్రతి నెలా సమావేశానికి వచ్చే ముందు రహదారుల భద్రత కు సంబంధించి మరమ్మత్తులు ఎక్కడ చేయాలి, మన పరిధిలో చేయగలిగినవి ఏవి, ఏ పనులు చేపట్టాలి అన్న పూర్తి వివరాలతో, సరైన అంచనా నివేదికలతో రావాలని..


2లో



## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం.. అమలెక్కడ..!

పర్యావరణానికి ప్లాస్టిక్ పెను భూతంగా మారుతోంది. ఉదయం లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకునే వరకు ప్రతిఒక్కరు జీవితంలో ప్లాస్టిక్ భాగమైపోయింది. దీంతో ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి పెను ముప్పగా మారుతోందని వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగం పై నిషేధం విధించినప్పటికి ఆలూరుతోపాటు మండలంలోని గ్రామాల్లో మాత్రం నిబంధనలు అమలుకావడంలేదు. బహిరంగంగానే మార్కెట్‌లో ప్లాస్టిక్ పాలిథిన్ కవర్ల అమ్మకాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు అటు వైపు కన్నెతి చూడడంలేదు. నిషేధజ్ఞాలు అమలు చేయాల్సిన అధికారులు మొక్కుబడిగా తనిఖీలుచేసి చేతులు దులుపుకుంటున్నారు. అయితే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.

- మార్కెట్‌లో యథేచ్ఛగా విక్రయాలు
- మొక్కుబడిగా అధికారుల తనిఖీలు
- ప్లాస్టిక్ వ్యర్థాలను తిని మృత్యువాత పడుతున్న.. పశువులు ఇతర మూగ జీవాలు
- అతిగా ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ ముప్పు



**ఆలూరు రూరల్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:**

ప్రభుత్వం సర్క్యులర్ మేరకు జూలై 1 2022 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్(ఎస్‌యూపీ) వస్తువులు నిషేధిస్తున్నట్లు అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. నిబంధనల మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకాలపై ప్రభుత్వం నిషేధం విధించిన విషయం తెలిసిందే. నిషేధించిన ప్లాస్టిక్ జాబితాలో బెలూన్లకు వాడే ప్లాస్టిక్ స్టిక్స్, ఎయిర్ బ్రాండ్స్, ప్లాస్టిక్ జెండాలు, ఐస్ క్రీమ్ కప్పులు పుల్లలకు అలంకరణకు వాడే ధర్మకోల్ ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, ప్లాస్టిక్ గ్లాసులు, ఫోర్క్‌లు, స్పూన్లు, కత్తులు, వేడి పదార్థాలు, స్వీట్ బాక్స్‌లకు వాడే పలుచటి ప్లాస్టిక్ ఆహ్వానపత్రాలు, సిగరెట్ ప్యాకెట్లు వంద మైక్రాన్ల లోపు ఉండే ప్లాస్టిక్ పీవీసీ బ్యానర్లు, ద్రవపదార్థాలను కలిపేందుకు వాడే పుల్లలు, క్యాండి స్టిక్స్ మొదలగు పలాథిన్ కవర్లు తదితర సింగిల్ యూజ్ వస్తువులను ప్రభుత్వం నిషేధించిన జాబితాలో ఉన్నాయి.

**యథేచ్ఛగా ప్లాస్టిక్ విక్రయాలు :** ఉత్తర్వులు జారీ చేసి రెండేళ్ల గడిచినప్పటికి మొదట్లో కొంత ప్లాస్టిక్ వినియోగం మందగించిన తిరిగి షరా మాములే అన్నట్లు ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. కిరాణ దుకాణాలు, కూరగాయల మార్కెట్, చికెన్ సెంటర్లు, మటన్ షాపుల నుంచి మొదలు కొని వివిధ షాప్‌ల వరకు అంతటా నిషేధిత ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నారు. విచ్చలవిడిగా వాడుతున్న ప్లాస్టిక్ వల్ల ఆలూరు పట్టణం మరియు పల్లెల్లో, ఆలూరు చెరువులో ఆ ప్లాస్టిక్ చెత్తతెచ్చి అక్కడ వేయడంతో ఆవులు, ఇతర మూగజీవాలు వాటిని తిని అనారోగ్యం పాలై మృత్యువాత పడుతున్నాయి. అలాగే మురికి కాలువలు, చెరువులు, కుంటలు, జలాశయాలు, రోడ్లు ఇలా ఒకటేంటి ఆలూరు ప్రాంతంలో ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. ఇటు మురికి కాలువలతోపాటు డ్రైనేజీ కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు చేరడం వల్ల వర్షపునీరు పోటెత్తినప్పుడు మురుగు నీరు రోడ్ల పైకి వచ్చి చేరుతోంది....





• వివరాలు 2లో

## పార్టీ మారుతున్న.. ప్రచారంలో వాస్తవం లేదు

**- ఎప్పటికీ వైసిపి పార్టీలోనే.. కొనసాగుతా**

**- మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి స్పష్టీకరణ**

**మంత్రాలయం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

మంత్రాలయం నియోజకవర్గ ఎంఎల్ఏ పార్టీ మారుతున్నట్లు సామాజిక మాద్యమాల్లో ప్రసారమవుతున్న వార్తల్లో ఎంతమాత్రం వాస్తవం లేదని మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూఎప్పటికీ వైసిపి పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. వ్యక్తిగత సమస్యల వలన పార్టీ కార్యక్రమాలకు కొంతదూరం ఉన్న మాట వాస్తవమన్నారు. నాతోపాటు నా కుటుంబ సభ్యులు, మండల నాయకుల ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వెంటే ఉన్నాను కావున ఇప్పటికీ రాజశేఖర్‌రెడ్డి తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉంటానన్నారు. వైసిపి హయాంలో తనకు మంత్రి పదవి రాలేదన్న అసంతృప్తి అసలు లేదన్నారు. కావున వైసిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఎవరుకూడా ఇలాంటి అపోహలు నమ్మవద్దని తెలియజేశారు.



## ఏపీ ప్రభుత్వం కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది

**– మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః**

ఏరో ఇండియా 2025లో నాలుగు ప్రముఖ ఏరో స్పేస్ మరియు డిఫెన్స్ కంపెనీలతో ఆంధ్రప్రదేశ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపీఈడిబి) అనగా ఒప్పందాలు (ఎంవోయులు) కుదుర్చుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఇది రాష్ట్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసినట్లు అని చెప్పారు. ఈఒప ్పందాలు సమిష్టిగా రూ,2,458.84 కోట్ల పెట్టుబడిని సూచిస్తాయన్నారు. అంతేకాకుండా 8 వేలకు పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలోకి ప్రవేశించే కంపెనీల్లో సముద్ర రక్షణ మరియు మానవరహిత ఉపరితల వాహన సాంకేతికతలలో అగ్రగామి అయిన సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్, రక్షన తయారీలో కీలకమైన హెచ్‌ఎఫ్‌సిఎల్, ఫేస్ టెక్నాలజీ కాంపొనెంట్స్‌లో ప్రత్యేకత కలిగిన మీడియా మ్యాట్రిక్స్ వరల్డ్ వైడ్ లిమిటెడ్ కంపెనీ ఉందన్నారు. సోమవారం రాత్రి బెంగుళూరులో పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ సమక్షంలో అవగాహన ఒప ్పందాలు అధికారికంగా జరిగాయి. ఈకార్యక్రమంలో డా.ఎన్ యువరాజు, ప్రభుత్వ కార్యదర్శి పరిశ్రమలు, వాణిజ్యం, మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖ భాగస్వామ ్య సంస్థల నుండి సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఏరో ఇండియా 2025లో ఏపీలో భారీ రక్షణ పెట్టుబడులను పొందిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ రక్షణ తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈప్రాజెక్టులు స్వదేశి రక్షణ తయారిని పెంచుతాయన్నారు.

## 14 నుండి శ్రీశ్రీ దస్తగిరి స్వామి 269 వ ఉరుసు ఉత్సవాలు

**ఆస్పరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**





మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో కొలిచే వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీశ్రీ దస్తగిరిస్వామి 269వ ఉరుసు ఉత్సవాలు ఈ నెల 14న ప్రారంభం అవుతున్నట్లుగా ఆలయ కమిటీ నిర్వాహకులు క్రిష్ణమూర్తి, నర్సిరెడ్డి, వెంకటరామయ్య, స్వామివారి మునిమనవళ్ళు మున్‌తార్‌పీరా సాహెబ్, షంషుద్దీన్ సాహెబ్, అహ్మద్ హుస్సేన్ సాహెబ్, దాదాపీర్‌సాహెబ్, అహీజ్ రహంతుల్లా సాహెబ్, మాసుంపీరా తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కుల మతాలకు అతీతంగా జరిగే శ్రీశ్రీ దస్తగిరి స్వామి ఉరుసు ఉత్సవ వివరాలను తెలిపారు. 14న గంధం, రాత్రి స్వామివారి వంశీకుల ఇంటి నుండి అశ్వంపై గంధం తీసుకొని వచ్చి గ్రామ పెద్దలు, భక్తుల సమక్షంలో దర్గాకు చేరుకుంటుంది. 15న ఉరుసు వేకువ జామున గ్రామపెద్దలు, భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో అశ్వంను గ్రామంలో వైభవంగా సవారి నిర్వాహించడం జరుగుతుందన్నారు. 16న జియారత్ రోజు హజరత్ దస్తగిరి స్వామి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో కార్యక్రమాలు ముగుస్తాయని వారు తెలిపారు. గత కొన్నేళ్లుగా గ్రామం నందు జరుగుతున్న ఈ ఉత్సవలకు ఇతర రాష్ట్రాలైన మహరాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి మొక్కులు తీర్చుకుంటారని నిర్వహకులు తెలిపారు. వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని సర్పంచ్ శ్యామలమ్మ, ఎం.పి.టి.సి.లక్ష్మిదేవి, వీణారెడ్డి తెలిపారు.

## పాణ్యం చెంచు కాలనీలో 167 గృహాలు మంజూరు : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, ఫిబ్రవరి 11:**



ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద చెంచు గిరిజన లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం పాణ్యం మండల కేంద్రంలోని చెంచు కాలనీని స్థానిక శాసన సభ్యురాలు గౌరు చరిత రెడ్డి తో కలిసి కలెక్టర్ సందర్శించారు. హౌసింగ్ పీడీ హరిహర గోపాల్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, హౌసింగ్ అధికారులు తదితర పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద పాణ్యం చెంచు కాలనీలో 167 గృహాలు మంజూరు అయ్యాయని మంజూరైన లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఒక్కో గృహ నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.39లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తోందన్నారు. పొదుపు లక్ష్మి గ్రూపుల్లో ఉన్న మహిళలకు 35,000 నుండి లక్ష రూపాయల వరకు గృహాలు నిర్మించుకునేందుకు రుణ సౌకర్యం కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు. పాణ్యం చెంచు కాలనీలో ఇప్పటికే 10 ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని... మరో పది గృహాలకు ఎమ్మెల్యే గారితో కలిసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గృహాలు మంజూరు అయిన ప్రతి ఒక్కరు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. చెంచు కాలనీలో ఇల్లు నిర్మించుకుంటే రోడ్లు, కాలువలు, త్రాగునీటి వసతి, వీధిలైట్లు తదితర మౌలిక సదుపాయాలన్నీ కల్పించడం జరుగుతుందన్నారు. ఆధార్ లేని కాలనీవాసులకు ఆధార్ ఇప్పించే మార్గం ఏర్పాటు చేస్తానని కలెక్టర్ తెలిపారు.

## గూడూరు సబ్‌రిజిస్ట్రార్‌లో ఈసీలు,నకళ్ల పేరుతో.. భారీగా అక్రమ వసూళ్లు..!

- వామ్మో.. ఇక్కడ రిజిస్ట్రేషనా..?జంకుతున్న రైతులు..!
- డిమాండు లేని వార్డులను ఎంపిక చేసి భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి
- ఇళ్లు కట్టిన వాటిని ఖాళీ స్థలంగా చూపించి రిజిష్ట్రేషన్లు..!!
- సబ్ రిజిస్టార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ల మాయజాలం
- మొక్కుబడిగా కూడా పర్యవేక్షించని జిల్లా ఉన్నతాధికారులు




**ఇటీవల కూటమి ప్రభుత్వం భారీగా రిజిష్ట్రేషన్ల ఫిజులు పెంచి సామన్య ప్రజలు,రైతులకు తడిసి మోపడైన విషయం తెలిసందే. వీటికి తోడు ఇక్కడి రిజిష్ట్రేషన్ అధికారులు,డాక్యుమెంట్ రైటర్ల మాయాజాలాలకు రిజిష్ట్రేన్లు చేసుకోవాలంటే జంకే పరిస్థితులు ఏర్పడ్డడం శోచనీయం. గూడూరు సబరిజిస్టార్ కార్యాలయంలో ఈసీలు,నకళ్ల పేరుతో భారీగా అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు సర్వత్రా ఆరోపణలు వినవస్తున్నాయి. వీటి కోసం ప్రతి రోజు వచ్చే రైతుల దగ్గర నుంచి భారీగా నగదను వసూలు చేస్తున్నారని ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. ముప్పై ఏళ్లకు పైగా కానీ, ముప్పై ఏళ్ల లోపు ఉన్న వాటి వివారాలను తెలుసుకోవాలంటే వాటికి ప్రభుత్వం చెల్లించే వాటి కంటే మూడింతలు వసూలు చేయడంపై రైతులు వాపోతున్నారు.**

**గూడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ః** 29 ఏళ్లకు లోపు ఉన్న ఆస్థి వివరాల కోసం ఈసి అడిగే వాటికి ప్రభుత్వకు అధికారంగా 300 రూపాలయల్లాగా వసూలు చేయాల్సి ఉండగా వీటికి 600 రూపాయలు చెల్లిస్తున్నారు. అలాగే 30 ఏళ్లకు పైగా ఉన్న ఆస్థి వివరాలను తెలుసుకునేందుకు ప్రభుత్వానికి 600 రూపాయలు చెల్లించాల్సి ఉండగా 800 రూపాయలుగా వసూలు చేస్తున్నట్లు తెలిసింది. అంతే గాకా ఈసిలకు ధరఖాస్తు చేసుకునేందుకు కూడా మరో అదనంగా 500 రూపాయలు చెల్లించుకోవాల్సి ఉంది. అంతే గాక నకల్ కోసం ధరఖాస్తు చేసుకోవాలంటే ముందుగా 220 రూపాయలు చెల్లించాల్సి ఉండగా వీటికి డాక్యుమెంట్ రైటర్ల మాయాజాలంకు 700 రూపాయలు చెల్సించాల్సి వస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇలా మ్యానివల్ ఈసిలు,నకళ్ల పేరుతో ఇక్కడి డాక్యుమెంట్ రైటర్లు తమ నుంచి భారీగా నగదును వసూలు చేస్తున్న విషయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. తాము చేస్తున్న వసూలన్నీ అధికారులు చెప్పడంతోనే వసూలు చేస్తున్నామని రైతులకు నమ్మబలకడంతోనే రైతులు వాటి కోసం అధిక మొత్తాలను చెల్లించడం తప్పని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇలా డాక్యుమెంట్ రైటర్లు, రిజిష్టేన్ అధికారులంతా కుమ్మక్కు కావడం వల్లే ఈ కార్యాలయంలో తామంతా దోపిడికి గురవుతున్నామని రైతులు ఆరోపించడం కొసమెరపు.

**ఈ స్టాంపు పేరుతో మరో .. దోపిడి ః** గత కొంత కాలంగా స్టాంపు ముద్రణ లేదన్న విషయం తెలిసిందే. అందుకే వీటికి బదులుగా ప్రస్తుతం ఈ స్టాంపుల పేరుతో రిజిష్ట్రేన్లు జరుగుతున్న విషయం విదితమే. గూడూరు పట్టణంలో ఐదు మందికి స్టాంప్ వెండర్లు లైసన్స్‌లు కలిగి ఉన్నారు. వీరంతా ప్రతి రోజు రిజిష్ట్రేన్ల కోసం వచ్చే వారి దగ్గర నుంచి భారీగా నగదును వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ స్టాంపుల పేరుతో ఒక్కొక్కరి నుంచి 200 రూపాయల నుంచి 500 రూపాయల దాకా వసూలు చేస్తున్నట్లు సమాచారం . వీటి గురించి ఇక్కడున్న రిజిస్ట్రార్ దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదు. దీంతో ఈ కార్యాలయంలో ఇక్కడ జరిగే కార్యకలాపాల పనితీరు ఏమేరకు అవినీతి జరుగుతుందనే విషయాలు అద్దం పడ్డడం సర్వత్రావ్యక్తం అవుతోంది.

**డిమాండ్ లేని వార్డులను ఎంపిక చేసి రిజిష్ట్రేన్లు ః** గూడూరు నగర పంచాయతీ పరిధిలో ఉన్న విలువైన స్థలాలకు ఇక్కడి డాక్యుమెంట్ రైటర్లు, అధికారులు కుమ్మకై విలువలు లేని స్థలాల వార్డులను ఎంపిక చేసి రిజిష్ట్రేన్లు చేస్తూ భారీగా ప్రభుత్వ ఆదాయాలకు గండి కొడుతున్నారన్న విషయాలు సర్వత్రావ్యక్తం అవుతున్నాయి. మరి కొన్ని చోట్ల ఇళ్ల ఉన్నా వాటిని ఖాళీ స్థలాలుగా చూపుతూ రిజిష్ట్రేన్లు అయినట్లు తెలిసింది. స్టాంపు వెండర్లపై డి ఆర్‌వోకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదు ః ఈ స్టాంప్ పేరుతో అధిక నగదును వసూలు చేస్తున్నారని గూడూరు మండలంలోని ఆయా గ్రామాల రైతులు ఇది వరకే డిఆర్‌వోకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. రైతుల ఫిర్యాదు ఇంత వరకు ఎలాంటి ఫలితం లేక లోపవడం గమనార్హం. ఈ ఫిర్యాదుపై గూడూరు రిజి స్ట్రార్ కార్యాలయంకు మొక్కుబడిగా కూడా పర్యవేక్షించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

**రిజిస్ట్రార్ వివరణః** ఈసీలకు అధికంగా వసూలు చేస్తున్న విషయం తన దృష్టికి రాలేదని గూడూరు రిజిస్ట్రార్ అనీత సమాధానం ఇచ్చారు.

## శ్రీశైలం వెళ్లే పాదయాత్రికులకు.. మౌళిక సదుపాయాలు కల్పిస్తాం

**: జిల్లా కలెక్టర్ రాజాకుమారి , జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా**

**: పెచ్చెర్వు, నాగులూటి చెంచు గూడెం, పిన్నాపురం పరిసరా ప్రదేశాలు పర్యవేక్షణ**

**: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పాదయాత్రీకులకు వసతులు**





**ఆత్మకూరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:**

మహాశివరాత్రి బ్రహోత్సవాల సందర్భంగా జిల్లా నుంచి శ్రీశైలం బ్రహ్మరాంభిక మల్లికార్జున స్వామివారుల ఆశీస్సుల కోసం పాదయాత్రగా వెళ్లే భక్తాదులకు అన్ని విదాలుగా మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా కృషి చేస్తామని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి ఘనియా, జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణాలు పేర్కొన్నారు. మంగళవారం నల్లమల అటవీ ప్రాంతంలోని పెచ్చెర్వు చెంచు గూడెం, నాగులూటి, ఫిన్నాపురం గ్రామాల పరిసరాలలో భక్తుల మౌళిక సదుపాయాలపై పర్యవేక్షణ చేశారు. ముందుగా పిన్నాపురం గ్రామ సర్పంచ్ మహనంది గంగాదేవి, టిడిపి యువ నాయకులు మహనంది రాజేంద్రారెడ్డిలు పూలపూష్పంతో ఆహ్వానం పలికారు. అనంతరం భక్తులకు కావాల్సిన పలు మౌళిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. పిన్నాపురం గ్రామం నుంచి భక్తులు పాదయాత్రగా వెళ్లే ప్రదేశాలను పర్యవేక్షణ చేశారు. శ్రీశైలానికి నల్లమల అడవి మార్గం మీదుగా శ్రీశైలం వెళ్లే భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం మౌళిక సదుపాయాలు కలి ్పంచే విదంగా ముందుంటామని వివరించారు. వీరి వెంటా ఐటిడిఏ పిఓ, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, ఆర్‌డిఓ నాగజ్యోతి, తహశీల్దార్ రత్నరాధిక, ఎంపిడిఓ సుబ్రమణ్యం, ఇంచార్జి ఈఓఈఆర్‌డి బాలునాయక్, ఐటిడిఏ ఏపిఓ నాగార్జున, పలుశాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శిలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గోన్నారు.

# తెలుగుదేశం పార్టీ కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

: వైకుంఠం ప్రసాద్ చిన్నహ్యాట శేషగిరి

**హొళగుంద ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** తెలుగుదేశం ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం ప్రసాద్ చిన్నహ్యాట శేషగిరి అన్నారు ఈ సందర్భంగా సాయంత్రం మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ బంక్ వద్ద మాజీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి పుట్టినరోజు వేడుకలలో పెట్రోల్ బంక్ ప్రారంభించి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైకుంఠం శివప్రసాద్ తో పాటు నియోజకవర్గంలోని పలు సేవతోనే తనకు తాను గుర్తింపు తెచ్చుకున్నారంటూ, అటు పార్టీలోనూ ప్రజాసేవలోనూ నిబద్ధత కలిగిన వ్యక్తిగా చిన్నహ్యాట శేషగిరి అందరి మన్ననలు పొందారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శివప్రసాద్



అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు హెబ్బటం విష్ణువర్ధన్ రెడ్డి, సవరప్ప, హొళగుంద తెదేపా కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, పాల్గొన్నారు. ముందుగా చిన్నహేట శేషగిరి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, గజమాలతో శేషగిరి దంపతులకు ఆహ్వానం పలుకుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుడిని కోరుకుంటున్నామన్నారు. సామాజిక సేవతో గుర్తింపు తెచ్చుకున్నా చిన్నహ్యాట శేషగిరి. అట్టహాసంగా చిన్నహ్యాట శేషగిరి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు అనంతరం కార్యకర్తలు మాట్లాడుతూ చిన్నహ్యాట శేషగిరి విద్యాభ్యాసం వయసు నుండే సామాజిక సేవా దృక్పథంతో పనిచేసే వారిని అదే సేవ వారిని నేడు గుర్తింపు తెచ్చిందని అన్నారు. పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న చిన్నహేట శేషగిరి మాట్లాడుతూ సేవా దృక్పథంతో ముందుకు పోతున్నందుకు సమాజం తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు లభించిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు నాయకులు, దుర్గయ్య, కురువ జయరాం, తోక వెంకటేష్, ఖాదర్, వీరేంద్ర భాస్కర్, ఐ టీడీపీ హనుమంతు రంగన్న నాగేంద్ర, ఎమ్మార్పీఎస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం.. అమలెక్కడ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** దీని ద్వారా బస్టాండ్, కొన్ని వీధులు చెరువులను తలపిస్తుంది. అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలను తినడం వల్ల పశువులు, మేకలు లాంటి జంతువులు మృత్యువాత పడుతున్నాయి. ఈ అనర్థాలకు కారణమైన ప్లాస్టిక్‌ను నిషేధిస్తూ సర్కారు తీసుకున్న నిర్ణయం ఆలూరు మండలంతోపాటు పల్లెల్లో అమలుకు నోచుకోవడంలేదు. గతంలోని సర్కారు ప్లాస్టిక్ నిషేధం పై హడావుడి చేసినప్పటికి పెద్దగా ఫలితం లేకుండాపోయిందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా గ్రామాల్లో సైతం అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తుండగా హోల్‌సేల్ అమ్మకందారులతో కుమ్మకయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం మామ్ముళ్లు వసూళ్లు చేసుకోవడం కోసమే అధికారులు అడపాదడపా దాడులు చేస్తున్నరన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే గ్రామ పంచాయతీ అధికారులు కూడా చెరువులో మరియు మొలగవెల్లి రోడ్డు, బళ్లారి రోడ్డులో ఆ చెత్తను వేసి తగలబెడితే దానిని నుంచి వెలువడే టాక్సిన్ అత్యంత ప్రమాదకరమైందని ఆరోగ్యం పై పెను ప్రభావం చూపిస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. వాటిని పశువులు తినడం వల్ల వాటికి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని వాటి నుండి వచ్చే పాలు కలుషితమవుతాయన్నారు. పాలిథిన్ కవర్లు భూమిలో కలిసిపోవడానికి కొన్ని లక్షల సంవత్సరాలు పడుతుందని అలాగే అతిగా ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ ముప్పు తప్పదని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. అయితే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సంబంధిత శాఖ అధికారులు ప్లాస్టిక్ అమ్మకాల పై చర్యలు తీసుకోవాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగం నగర ప్రజల జీవనంలో భాగంగా మారిపోయిన నేపథ్యంలో నిషేధం అంత సులువుకాదని అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతుంది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పిస్తే ప్లాస్టిక్ నిషేధం సాధ్యమవుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ప్లాస్టిక్ నిషేధం పై జిల్లా యంత్రాంగంతోపాటు మండల అధికారులు ఎటువంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి మరి.

## ప్రమాదాల నివారణకు చర్యలు

**(మొదటి పేజీ తరువాయి ) :** కలెక్టర్ ఆర్ అండ్ ఎస్ ఈ ని ఆదేశించారు.. ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర అప్రోచ్ రోడ్డు కు సంబంధించి త్వరితగతిన భూసేకరణ ను పూర్తి చేయాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు. బళ్లారి చౌరస్తా వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఫ్రీ లెఫ్ట్, బస్ స్టాండ్ నుండి బెంగళూర్ రోడ్ కు వెళ్ళ వాహనాల కోసం ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటుపై అధికారులతో చర్చించారు.. ఇందుకు సంబంధించి త్వరితగతిన అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాల బయట ట్రాఫిక్ రద్దీ తగ్గించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను ఆదేశించారు.. రాజ్ విహార్ వద్ద శాటిలైట్ బస్ స్టాండ్ ఏర్పాటు కు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ ఎం ను ఆదేశించారు.. నేషనల్ హైవే ల పై సిటీ స్టార్టింగ్ ప్లేస్ నుండి సీ సీ కెమెరా లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు..ఎక్కడ ఏర్పాటు చేయాలో వివరాలు ఇస్తామని ఎస్పీ నేషనల్ హైవే అధికారులకు తెలిపారు.. నేషనల్ హై వే ల పై కొన్ని బ్లింకర్ లు లేవని, డార్క్ గా ఉందని, మల్టీ కలర్ బ్లింకర్ లు ఏర్పాటు చేయాలని, అదే విధంగా రేడియం, జిగ్ జాగ్ లను ఏర్పాటు చేయాలని ఎస్పీ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డిటిసి శాంతకుమారి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏవో సింధు సుబ్రమణ్యం, నేషనల్ హైవే పిడి లు, తదితరులు పాల్గొన్నారు.

## బోరు చేతిపంపులకు మరమ్మతులు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సర్పంచ్ శివరాముడు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ లక్ష్మినరసింహస్వామి కొండ కాలనీలో బోరు చేతి పంపులకు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ శివరాముడు మాట్లాడుతూ వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని బోరు చేతిపంపులకు మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే మరమ్మతులు చేపట్టిన బోరు చేతిపంపుకు నూతన పైపులు ఏర్పాటు చేసి పునరుద్దరించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు సర్పంచ్ శివరాముడు తెలిపారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రిటైర్డ్ ఐజీ మహమ్మద్ ఇగ్బాల్ పేర్కొన్నారు. మంగళవారం కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మహమ్మద్ ఇగ్బాల్ మోటివేషన్ క్లాస్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పబ్‌జీ, ఫ్రీ ఫైర్ గేమ్స్, ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేయడం లాంటి వాటి పై పెట్టే శ్రద్ద చదువు పై పెడితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా రిటైర్డ్ ఐజీ మహమ్మద్ ఇగ్బాల్ విద్యార్థులకు సూచించారు. విద్య మనిషిని ఉన్నతస్థితికి చేరుస్తుందని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంగా చదవి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తమ సొంత నిధులతో పింఛన్లను అందజేసిన బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని చెరువుపల్లె గ్రామానికి చెందిన ఎం.రంగన్నకు రేషన్‌కార్డు లేకపోవడంతో గడిచిన ఐదేళ్లుగా ప్రభుత్వ పింఛన్ అందడంలేదు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రా ష్ట్ర థ్రోబాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి సదరు వ్యక్తి తమ సొంత నిధులు గత రెండు




నెలలుగా నెలకు రూ.3వేలు చొప్పున పింఛన్ అందజేస్తున్నారు. త్వరలోనే రంగన్నకు రేషన్‌కార్డును అందజేసి ప్రభుత్వం తరుపున ప్రతినెల రూ.4వేలు పింఛన్ వచ్చేలా చేస్తామని బీసీ ఇందిరారెడ్డి హామీ ఇచ్చారు. అలాగే బనగానపల్లె మండల పరిధిలోని చెరువుపల్లె గ్రామానికి చెందిన మతిస్థిమితంలేని చాకలి పుల్లమ్మ కుమారుడు చాకలి సుబ్బరాయుడు పోషణార్థం బీసీ ఇందిరారెడ్డి తానే స్వయంగా తమ సొంత నిధులతో శాశ్వత పింఛన్ ప్రతినెల రూ.3వేలు అందిస్తూ భరోసా కల్పిస్తున్నారు. తాజాగా మంగళవారం పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయ ఆవరణంలో చాకలి పుల్లమ్మకు పింఛన్ అందజేసి తమ ఉదార స్వభాన్ని చాటుకున్నారు. దీంతో సదరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఈనెల 15న యాగంటిలో బహిరంగ వేలం

**బనగానపల్లె, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు ఈనెల 15వ తేదిన ఉదయం 11గంటలకు మరుగుదొడ్ల నిర్వహణ లైసెన్స్‌ల కొరకు సీల్డ్ టెండర్లు మరియు బహిరంగ వేలం దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో నిర్వహించబడునని ఆలయ ఈవో బి.చంద్రుడు తెలిపారు. ఆసక్తి గలవారు రూ.50వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చునని, ఇతర వివరాల కోసం ఆలయ కార్యాలయం నందు సంప్రదించాలని ఈవో తెలిపారు.

## సచివాలయ తనిఖీ

**ఉయ్యాలవాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాయలూరు గ్రామంలో ఉన్న సచివాలయాన్ని మంగళవారం ఎంపీడిఓ ఉమా మహేశ్వర్‌రావు అకస్మికంగా తనిఖీచే శారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం వద్దకు ఏమైన సమస్యలతో ప్రజలు వస్తే వారికి అన్నివిధాల సహాయపడాలి. సచివాలయాలు లేనప్పుడు ప్రజలు వారి పనులు మానుకొని అఫీసుల చుట్టు తిరిగేవారు. కానీ వారి పనికాక బాధపడుతూ వెనక్కు వెళ్లేవారు.



కానీ సచివాలయాల వల్ల ప్రజలు సకాలంలో పనులుచేసుకుంటున్నారు. అందుచేత ఉద్యోగులు సకాలంలో వచ్చి ప్రజల నుంచి వచ్చే ఆర్జీలను స్వీకరించి వారి పనులను ఓర్పుతో చేయాలని ఎంపీడిఓ పేర్కొన్నారు. సమయానికి రాని వారిపట్ల చర్యలు తీసుకోవాలి స వస్తుందన్నారు. ఈసందర బ్ంగా సచివాలయ రికార్డులన్నింటిని పరిశీలించారు.

## స్వర్ణామృతప్రాసనం మందుకు ప్రజల నుంచి విశేష స్పందన

– 198 మంది చిన్నారులకు స్వర్ణామృతప్రాసనం మందు పంపిణీ

– దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ ఆధ్వర్యంలో చిన్నారులకు మందు వేసిన అవోపా సభ్యులు

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో మంగళారం ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా) వారిచే 8వ విడత స్వర్ణామృత ప్రాసనం మందును మంగళారం పంపిణణ చేశరు. దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ ఆధ్వర్యంలో చిన్నారులకు మందును వేశారు. ఈ సందర్భంగా దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ మాట్లాడుతూ అపురూప రోగనిరోధక స్వర్ణామృత ప్రాసనం మందును 198 మంది చిన్నారులకు అందజేయడం



జరిగిందన్నారు. పిల్లలకు ఈ మందు వేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెంచడానికి, మేధాశక్తిని, ఆయుష్షును, చర్మ సౌందర్యాన్ని, మానసిక ఎదుగుదలను పెంచడానికి దోహద పడుతుందన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దాత కాకుబాళ్ నగేష్‌కు ,అవోపా సభ్యులకు చిన్నారులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవోపా ఆదోని పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, ఆదోని పట్టణ అవోపా కార్యదర్శులు రఘు, ఉపాధ్యక్షులు ప్రతాప్, ఈరన్నశెట్టి, కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు రత్నయ్య, వెంకటేష్‌బాబు, అవోపా మరియు వామ్ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతశ్రీ, శ్రీదేవి, అనిత, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘాల సమావేశం

**బనగానపల్లె, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ఇల్లూరుకొత్తపేట గ్రామంలో మూడు గ్రామాల సంఘాల యొక్క సమావేశాలు జరిగాయి. గ్రామ సంఘాల సమావేశంలో స్త్రీ నిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజి, ఉమెన్ లెడ్ ఎంటర్‌ప్రైజెస్, జండర్ ఫండ్, జీవనోపాదులు, చంద్రన్న బీమా మొదలగుల విషయాల గురించి డీఆర్‌డీఏ వెలుగు ఏపీఎం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ అడ్డాకుల శ్రీనివాస్ తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ రమాదేవి వెలుగు ప్రాజెక్టుకు సంబంధించిన



అంశాలు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల లీడర్లు, చిన్న సంఘాల లీడర్లు, వీవోఏఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టా కోసం సీపీఐ ధర్నా

**బనగానపల్లె, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** ఇల్లులేని నిరుపదేలు ఇల్లు కట్టుకునేందుకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని స్థానిక బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయకులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, మండల కార ్యదర్శి ఏ.సుబ్బారెడ్డి, ఆవుల సుదర్శన్, చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా సమితి సభ్యులు శివనాగయ్య, సీపీఐ మండల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలోని సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కారా ్యలయం దగ్గరకు చేరుకుని తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా రంగనాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచినా పేదల ఇళ్ల స్థలాల పై ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. పట్టణంలో నివాసముంటున్న పేదలు ఇల్లులేక అద్దె ఇళ్లల్లో ఉంటూ ఇంటి అద్దెలు చెల్లించలేక అవస్థలు పడుతున్నారని వారి అవస్థలు చూసైనా ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఇంటి పట్టాల కోసం అభ్యర్థిస్తున్న వారి దరఖాస్తులను తహసీల్దార్‌కు అందజేశారు. అనంతరం తహసీల్దార్ నారాయణరెడ్డి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదల కోసం, ఇళ్ల స్థలాలులేని వారి కోసం ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జీవో ఇచ్చిందని అందుకు అనుగుణంగా మండల పరిధిలో 100 ఎకరాల భూమిని సేకరించామని అర్హులను గుర్తించి వారందరికి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం కళాకారులు గోకారి, రైతు సంఘం నాయకుడు ఇమాములు, బనగానపల్లె సీపీఐ మహిళా మండలి సభ్యులు ఆవుల వెంకటలక్ష్మి, చంద్రకళాదేవి, శాంతి, గంగాదేవి, నరసమ్మ, సీపీఐ నాయకులు సుబ్రహ్మణ్యం, ఫైలెట్ సుబ్బరాయుడు, గంగన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీవెంకటేశ్వర ఆలయంలో శ్రీ కేదారేశ్వరస్వామి విగ్రహాప్రతిష్ట

**వెల్దుర్తి, ఫిబ్రవరి11, ప్రభాతవార్త :** స్థానిక జర్నలిస్టు కాలనీలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వర సద్గురుసాయి నాథ అయ్యప్పస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ కేదారేశ్వరస్వామి విగ్రహాప్రతిష్ట పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు యార్లపాటి శ్రీధర్‌శర్మ అర్చకత్వమున ఉదయం గోపూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ఈనెల 12న ప్రాత:కాల పూజ హోమాది కార్యక్రమాలు, 13న యంత్ర ప్రతిష్ట అనంతరం మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రానికి మంచం వితరణ

**నందికొట్కూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి పి.రమేష్ అనే వ్యక్తి తన తల్లి జ్ఞాపకార్థం ఐసియు రూములోకి రూ.15 వేలు విలువ చేసు మంచం విరాళంగా అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యమ్రంలో దాత మాట్లాడుతు సామాజిక ఆరోగ్యం కేంద్రంలో అందుతున్న ఆరోగ్య చిత్సలకు ఆకర్షితుడయ్యానని ఇటీవలే తన తల్లికి ఇక్కడే చికిత్సలు చేశారని అయితే దురదుష్టవశాత్తు ఆమె మరణించిందని ఆమె మరణించిందన్నారు. రోగులకు మెరుగైన సౌకర్యాన్ని మరియు సంరక్షణను అంధించడంలో ఇలాంటి సహాయాలు ఎంతో ఉపయోగపడుతాయని వైద్యాధిఇకారి డాక్టర్. ఎస్.రాంబాబు తెలిపారు.

## రైతులు తప్పని సరిగా గుర్తింపు యూరిక్ కోడ్ రిజిష్ట్రేషన్ చేసుకోవాలి

**పత్తికొండ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో ప్రతి రైతు పట్టా పొలం ఉన్నవాళ్ళు గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి ఏ.వెంకటరాముడు తెలిపారు. మంగళవారం పులికొండ, దూదెకొండ, పందికోన, దేవనబండ, జూటూరు గ్రామాలను సంధర్శించి అన్ని రైతు సేవా కేంద్రాలలోని సిబ్బందికి రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ప్రతి రైతుకు ఈ గుర్తింపు సంఖ్యను అందేలా చర్యలు తీసుకోవాలని, వారికి యూనిక్ కోడ్ రిజిస్ట్రేషన్ వలన కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించాలని సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనాథ్, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమైన డ్రైనేజీకి ప్రహరిగోడ నిర్మించాలి

**నందికొట్కూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రధాన రహదారి కెజి రోడ్డుప్రక్కన శ్రీచౌడేశ్వరీదేవి దేవాలయం ఎదురుగా అత్యంత ప్రమాధకరంగా ఉన్న డ్రైనేజీకి ప్రహరిగోడను నిర్మించాలని సిపిఐ నాయకులు వి.రఘురాంమూర్తి, ఎం.శ్రీను వాసులు డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు




నిత్యం ఎంతో రద్దిగా ఉండే ప్రాంతంలో కళాశాలలకు, ప్రభుత్వ ఆస్పత్రికి, దేవాలయాలకు, బస్టాండుకు వెళ్ళాలన్న డైనేజీ గోడ లేక పోవడంతో ఏమాత్రం అజాగ్రత్త పడిన ప్రమాదాలు జరుగుతున్నాయనిఇ, దీనిపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఇప్పటికైన మున్సిపల్ అధికారులు సస్పందించి వెంటనే ప్రహరిగోడను నిరిఇ్మంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు సామేలు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దేవునికి మాట ఇస్తే ఆ మాటను నిలబెట్టుకోవాలి

– ఘనంగా లూర్థుమాత మహోత్సవ వేడుకలు

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త;** ప్రతి వ్యక్తి దేవునికి ఇష్టమైన బిడ్డలుగా ఉన్నప్పుడు మాట ఇస్తే ఆ మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అనంతపురం జిల్లా చెన్నంనాయనికోటకు చెందిన కతోలిక గురువు జోసఫ్‌తంభి, ఆదోని మండిగిరి బాలయేసు దేవాలయానికి చెందిన విచారణ గురువు డీన్ విజయరాజు, కర్నూలుకు చెందిన ఫాదర్ జార్జ్‌లు అన్నారు. మంగళవారం యేసుక్రీస్తు తల్లియైన మరియుమాత (లూర్థుమాత) మహోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్రాన్స్ దేశంలోని లూర్థునగరంలో 1858 సంవత్సరంలో బెర్నదెత్ అనే బాలికకు 18 సార్లు ధర్మనం ఇవ్వడం జరిగిందన్నారు. లూర్థునగరంలో మరియుతల్లి ధర్మనం ఇచ్చినందున లూర్థుమాతగా పేరు గాంచారన్నారు. కోరిన వరములు తీర్చే తల్లిగా భక్తులపాలిట కొంగుబంగారంగా వెలుగొందారన్నారు. అలాగే పట్టణంలోని కిలిచినపేటలో ఊడా లూర్థుమాత గుహ ప్రాంగణంలో లూర్థుమాత మహోత్సవ వేడుకలు విచారణ గురువు కోలా విజయరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గురువులు, కన్యస్త్రీలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఊరులోకి కొత్త వ్యక్తులు వ్యాపారం అంటూ వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

**గోనెగండ్ల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

గోనెగండ్ల మండలంలోని అన్ని గ్రామాలలో వ్యాపారం కోసం,లేదా కొత ్త వ్యక్తులు తిరుగుతున్న వారిపై అనుమానించేలా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ గంగాధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వసలకు వెళుతున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మీఇంటిలో విలువైన వస్తువులు,డబ్బులు,బంగారు నగలు,ఉంచకండి అన్నారు.ధాన్యము ఏవైనా వస్తువులు ఉన్నట్లుయితే



సాధ్యమైనంత వరకు ఇంటిలో ఇకరినైనా కాపలగ ఉంచడం మంచిదని అన్నారు.చాలా రోజులు వలసకు వెళ్తారు కనుక,సీసీ కెమెరా లేదా అలారం సెట్ ఏర్పాటు చేసుకోన్నాట్లయితే మంచిదని అన్నారు.పగలు సమయంలో మీ గ్రామంలోకి కొత్త వ్యక్తులు ఏవరైనా వ్యాపారం అంటూ వచ్చినా,వారిని అనుమానించేలా ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.గ్రామంలో ఉన్న వారు కొత ్త వారిపై నిఘా ఉంచాలని కోరారు.

## పారదర్శకంగా రైతులకు వ్యవసాయ సేవలు

**ఆత్మకూరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావడం ముఖ్య ఉద్దేశమని మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీపతిరావుపేట గ్రామంలో



రైతులకు రైతు గుర్తింపు సంఖ్యపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రిపోర్టల్‌లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య అన్నారు. రైతు భరోసా కేంద్రాలలో రైతులు ఆదార్‌నెంబరు, పోన్ నెంబరు, భూమి రికార్డులతో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గోన్నారు.

## మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలి

: ఇంజనీరింగ్ కార్మికుల జాతాలు పెంచాలి

**ఆత్మకూరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఒప్పందాలు అమలు చేయాలని, ఇంజనీరింగ్ కార్మికుల జాతాలు పెంచాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యాక్షులు రణదీర్, ఎపి మున్సిపల్ వర్కర్స్,ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు పెద్ద నాగరాజు, తిమయ్య, గొడుగు రాజు, సువర్ణమ్మలు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట మొదటి రోజు రిలేనిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియా, దహన సంస్కరణల ఆర్థిక సహయం పెంపు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ కార ్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయ కులు స్వాములు, మున్సిపల్ కార్మికులు జయన్న, దేవదాసు, రవి, కృష్ణుడు, రాజేంద్ర, సురేష్, నాగప్రసాద్, చిన్న నాగన్న, దేవమ్మ, సుశీలమ్మ, సామక్క, సుగుణమ్మ, తదితరులు పాల్గోన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రి తప్పనిసరి - మండల వ్యవసాయాధికారి

**అవుకు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** అవుకు మండలం మెట్టుపల్లె గ్రామం రైతు సేవా కేంద్రం నందు మండల వ ్యవసాయాధికారి వి.అబ్దుల్‌హక్ పొలం పిలుస్తోంది కార్య క్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధుణీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ఠ గుర్తింపు సంఖ ్య ఆధార్‌కార్డు తరహాలో రైతులకు



అందించనున్నదని కావునా రైతు సోదరులు ప్రతి రైతు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయతీలు పొందాలంటే ప్రతి రైతు 14 అంకెల విశిష్ఠ సంఖ ్య నమోదు తప్పనిసరి అని తెలిపారు. మరి ముఖ్యంగా రైతు విశిష్ఠ సంఖ్య నమోదు ఫార్మర్ రిజిస్ట్రీను సొంత రైతులు మాత్రమే చేసుకోవాలని ఏవో అబ్దుల్‌హక్ తెలియజేశారు. రైతు విశిష్ఠ సంఖ్య నమోదు చేసుకుంటే ఉపయోగాల గురించి వివరించారు. ఆ ఉపయోగాలు ఏమిటంటే కేంద్ర, రాష ్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలు, రాయతీలు, పెట్టుబడి, ఎరువుల రాయతీలు, పంటల బీమా, పంటలకు కనీస మద్దతు ధర, పంటల రుణాలు మరియు వివిధ రకాల వ్యవసాయ అనుబంధ రంగాలకు శాఖల సేవలకు మొదలగు వాటికి రైతు విశిష్ఠ నమోదు సంఖ్య ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ఫార్మర్ రిజిస్ట్రి చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు పట్టాదారు పాస్‌బుక్, 1బీ అడంగల్, ఆధార్ జిరాక్స్, ఆధార్ నంబర్‌కు లింకైన ఫోన్ తీసుకుని సొంత భూమి గల రైతులు వెంటనే మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద రైతు విశిష్ఠ సంఖ్య నమోదు చేసుకోవాల్సిందిగా అగ్రికల్చర్ ఏవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈవో రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## రాయలసీమ మాలల యుద్ధ గర్జనకు మాలలు తరలిరావాలి

**పాములపాడు (రూరల్), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఈనెల 23న కర్నూలులోజరిగే రాయలసీమ మాలల యుద్ధ గర్జనకు మాలలు పెద్ద సంఖ ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు కలబండి అంకన్న పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఇస్కాల, లింగాల, రుద్రవరం, ఎర్రగూడూరు గ్రామాల్లో మాలల సమావేశం నిర్వహించి యుద్ధ గర్జన కర పత్రాన్ని విడుదల చేశారు. ఈసందర బ్ంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కర్నూలులోని ఎస్టీబిసి కళాశాల గ్రౌండ్‌లో మాలల జేఏసీ ఆధ్వర్యంలో యుద్ధ గర్జన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి మాలల రాష్ట్ర నాయకులు, దేశ నాయకులు మేధావులు పాల్గొన్నారు. ఈకార్య క్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు నందికొట్కూరు తాలూక అధ్యక్షులు డకా శ్రీకాంత్, కార్యదర్శి కలబండి నాగరాజు, మండల అధ్యక్షులు మేకల జాన్ బాబు, వివిధ గ్రామాల మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

## నంద్యాల డివిజన్ ఉపవిద్యాశాఖాధికారిగా శంకర్‌ప్రసాద్

**నంద్యాల హాస్పటల్ 11, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పాఠశాలల విద్యాశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా డివిజన్ ఉపవిద్యాశాఖాధికారిగా డి.టి.శంకర్‌ప్రసాద్‌ను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన ప్రస్తుతం సిరివెళ్ళ మండలం విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్నారు. ఉపాధ్యయులు, ఉపాద్యాయ సంఘాల నాయకులు అభినంధనలు తెలిపారు.

## కళాశాల స్థలంలో అక్రమ దుఖాణాలు ఖాళీ చేయాలి

**నందికొట్కూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 43 సెంట్ల (‘స్థలం) భూమిని ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయడంపై కళాశాల ప్రిన్సిపల్ వెంటనే ఖాళీ చేయాలని ఆదేశించారు. మంగళవారం అక్రమణలకు గురి అయిన స్థలాన్ని ప్రిన్సిపల్ పరిశీలించి రెండు రోజులలో స్వచ్ఛంధంగా ఖాళీ చేయాలని లేని పక్షంలో పోలీసుల ద్వారా చర్యలు తీసుకొనబడుతాయని ఆమె తెలిపారు. డిగ్రీ కళాశాల కొరకు పట్టణ తొలిసర్పంచ్ జవ్వాజీ సుంకన్నగౌడు కొంత భూమిని విరాళంగా ఇచ్చారు. కళాశాల భవనం నిర్మించారు. ఇంకా మిగిలిన భూమిని కొంత మంది ఆక్రమించి వ్యాపార సముదాయాలుగా షెడ్డులు వేయడంతో వాటిని తొలగించాలని ప్రిన్సిపల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలక్షేత్రపాలకుడికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త :**

శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలు వీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించడం జరిగింది. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తోలగిపోతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, గంధోధకం, పుష్పోదకం, శుద్దజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

# మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి ని ఆధారాలతో.. బయటపెడతా..!

: ఇక్కడ అవినీతిపై సిట్ అధికారితో దర్యాప్తు చేయించాలి : తులసిరెడ్డి
: గత పాలకులు 20 ఏళ్లు దోచుకున్నారు
: యం బుక్కులు కాల్చివేశారు



**నంద్యాల. ఫిబ్రవరి 11,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీ లో లేని విధంగా నంద్యాల మున్సిపాలిటీలో భారీ అవి నీతి జరుగుతుందని వాటిని ఆధారాలతో సహా బయటపెడతానని మార్కెట్ ఫెడ్ డైరెక్టర్లు నాయర్ తులసి రెడ్డి అన్నారు. మంగళవారము లాయరు తులసిరెడ్డి మున్సపల్ కమీషనరు నిరంజన్‌రెడ్డి అయన చాంబరులో కలిశారు. ఈసందర్బముగా మారె క్ఫెడ్ డైరెక్టరు మాట్లాడుతూ నంద్యాల మున్సపాల్టిలో ఎక్కడ లేని అవినీతి జరుగుతుందని సిట్ అదికారులచేత దర్యాప్తు చేయించాలన్నారు. మున్సపాల్టిలో గత 20 సంవత్సరాలుగా జరిగిన అవినీతిని ఒక్కొక్కటి చెప్పుకోస్తు కమీషనరు ప్రశ్నల వర్షం కురిపించారు. అనంతము విలేక్లతో మాట్లాడుతూ మున్సపల్ వాటర్‌వర్క్సులో పని చేస్తున్న కోగ నాగరాజు, వికలాంగుడు ఉన్నారు నాగరాజు నంద్యాలలో పనిచేస్తుండగా వెలుగోడుకు బదలీ చేశారని చెప్పారు. ఈవిషయంపై కోలా నాగరాజు మొన్సుపల్ ఇంజనీరు గురప్ప యాదవ్‌ను కలువడంలో రూ 20వేలు డబ్బులు ఇస్తే ఇక్కడే వుంటావని చెబుతూ కుంటి నాకొడకా అని దూషించారని చెప్పారు. మరో బాదితుడు మహేశ్వరరెడ్డి నీసైతము యంఈడిఈ నాగభూషణంరెడ్డి సొతము 20వేలు ఇవ్వాలని డిమాండు చేశారన్నారు. మరో బాదితురిలు సుబ్బమ్మ ఉద్యోగ విషయంతో పాటు సీనియర్ పాత్రికేయుల ఫరీఫ్ బందువుల డెత్ సర్టిపికెట్ కోసం కార్యాలయంల పని చేస్తున్న అదికారిని వాణి రెండు నెలలు అకాగితము ఈకాగితం అంటు రెండు నెలలు తిపుకున్నారని అలాగే శనిటరీ అదికారి మురళీ చావు కబురు చల్లగా చెప్పారన్నారు. నాన్ అవెలబులిటిసర్టిపికెట్ ఇవ్వను నీ ఇష్టమువచ్చిన వారికి చెప్పుకో అని పెడసరి సమాదానము ఇచ్చారని మదట్లోనే చెప్పకుండా ఇబ్బందులకు గురి చేశారన్నారు. నంద్యాల ఎందరో మున్సపల అదికారుల వద్దకు వచ్చిన అవమానాలు పడుతున్నారని అయన చెప్పారు. నంద్యాల మున్సపల్ అదికారులు ప్రజలకు దుర్మార్గమైన పాలన అందిస్తున్నారని అయన అరోపించారు. ప్రభుత్వం రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టరుమాట్లాడుతున్నాని అంటే డైరెక్టరు అయితే ఏంటీ ఎవరైతే నీ కేంటి మా అడ్మినిస్టేషన్‌లో తల దూర్చవద్దని అ అదికారి అహంకారముతో మాట్లాడారని చెప్పారు. గత పాలకుల 20 ఏళ్లగా మొన్సుపాల్టిని రాబందువులా దోచుకున్నారని అరోపించారు. 2014లో ఎన్నికల సమయంలో తప్పిదాలు బయటనడతాయని మున్సపాల్టికి చెందిన యం.బుక్కులు, కాల్చివేశారనిఅన్నారు. కౌన్సిల్ తీర్మాణం పుస్తకాలుకనిపించడం లేదని మీకు తెలుసాని కమీషనరును ప్రశ్నించారు. మున్సపాల్టిలో 2019నుంచి 2024 వరకు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ప్రకారము సేకరించిన విదముగా 412పనులు జరిగాయని రికార్డులో ఉందన్నారు. కొన్ని పనులు చేయకుండ బిల్లులు తీసుకున్నారని అరోపించారు. ఈ పనులకు సంబందించిన పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు. బినామిలతో పనులు చేయకుండా డబ్బులు డ్రా చేశారని అన్నారు. అవినీతి అక్రమాల బయటపడకుండా యం.బుక్కులు కాల్చివేసి తీర్మానాల పుస్తకాలు కనిపించకుండా చేశారని అన్నారు. ఇంటి పన్నులుఖాళీస్థలాల పన్నులు కుళాయి పన్నులు వసూలు అదారాలతో సహా ఎంత వస్తుదో చూపించారు. ప్రస్తుతం మున్సపాల్టిలో 630 మంది పని చేస్తున్నారు ఏ ప్రభుత్వహయాంలో తీసుకున్నారో వివరాలు అడిగారు అప్కాస్ ఏజెన్సీ ప్రభుత్వం ద్వారా వీరిని నియమించామని కమీషనరు సమాదానము ఇచ్చారన్నారు. మాజీ యంయల్‌ఎ శిల్పారవి ఇంటిలో పని చేస్తున్న ప్రసాదు, శ్రీను చెన్‌రాయుడు మరి కొంత మంది పని చేయకున్నా నేటి వరకు జీతాలు ఇస్తున్నారని కమీషనరు దృష్టికి తీసుకోచ్చామన్నారు. టౌన్ ప్లానింగ్ విబాగములో ఒక ఎల్టిపికి మాత్రమే ఫైల్‌ఒకే చేస్తారని మిగతా ఫైల్స్ చేయరనే అరోపనలు ప్రజల నుంచయి వస్తున్నాయని చెప్పారు. హస్తవాసి బాగుంటే మీహస్తవాసి బాగుంటుందని అనగా కమీఫరు పిట్టకథలు చెప్పారని చెప్పారు. టౌన్ ప్లానింగ్ లో ఏడాదికి 150ఫైల వస్తాయని ఎల్‌టిపిలెఉ దాదాపు 40మందిలో బెటర వ్యక్తిని ఎన్నుకుని ఫైల్పస ఇస్తారని అరోపనలపై దృష్టి పెడతామన్నారు. మాజీ యంయల్‌ఎ అనుచరులకు పార్కుల అబివృద్ది చేశారని లక్షలు లక్షలు బిల్లులు స్వాహ చేశారని పూర్తి వివరాలు అందించాలని కోరాం శిల్పా ప్రదాన అనుచరులు పద్మశ్రీ సుబ్బారాయుడు కరోనా సమయంలో టాటోక్క గృహాల్లో కరోరనా సోకిన వారికి మంచి నీళ్ల అందించారని రూ 2కోట్లు బిల్లులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. నంద్యాల మున్సపాల్టిలో అదికారులు దుర్మాగమైన పాలన అందిస్తున్నారని త్వరలో పూర్తి అదారాలతో ఒక్కొక్కటి బయట పెడతామని అన్నారు. ఈవిషయాలన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లతామని స్పష్టము చేశారు.

## ప్రతి ఒక్కరైతుకు గుర్తింపు కారు



**హాళగుంద ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** మండలంలోని సిబ్బందితో మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు ఇది సంఖ్య ను భారత ప్రభుత్వం వదసామ మరియు రైతు సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ సమన్వయంతో "ఫార్మర్ రిజిస్ట్రేషన్" అనే ముఖ్యమైన కార్యక్రమం ప్రారంభించిందన్నారు కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు రైతులు ఈ క్రింది పత్రాలను రైతు భరోసా కేంద్రంలో తీసుకుని వెళ్లాలని వారి పేర్కొన్నారుకావల్సిన పత్రాలు:1. పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్సు లేదా 1బి2. ఆధార్ జిరాక్సు3. ఆధార్ నంబర్ కు లింక్ అయిన ఫోన్ తీసుకుని రావాలి. అలాగే మార్లమాడికి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించచారు . ఈ కార్యక్రమంలో భాగంగా మొక్క జొన్న పాలంను సందర్శించి తగు సుచనలు ఇవ్వడం జరిగింది. కత్తెర పురుగు నివారణ కోసం ఇమామెక్టిన్ బెంజియేట్ 0.4 జిమ్ ఎంఎస్/లో. గానీ, స్పైనోసాడ్ 0.3 ఎంఎల్/లే, నీటికి గాని సుదులలో తడిచే విధంగా పిచికారి చేసుకోవాలిని మండల వ్యవసాధికారి లోకదల ఆనంద్ తెలిపారుఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితో పాటు ఆత్మ ఏటీఎం సిబ్బంది మధు మోహన్, ఏఈఓ విరుపాక్షి, ఎంపీఈఓ నరసింహా, మహేష్ మరియు రైతులు పాల్గొన్నారు

## పిడిఎస్‌యు విలీన సభను జయప్రదం చేయండి

– పిడిఎస్‌యు ఆలూరు తాలుక కార్యదర్శి మునిస్వామి




**ఆలూరు,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త**

ఈ నెల 14న నెల్లూరు నగరంలో నిర్వహించనున్న పిడిఎస్‌యు విలీన సభను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు ఆలూరు తాలుక కార్యదర్శి మునిస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ 1974అక్టోబరు 12న హైదరాబాద్ ఉస్మానియా యునివర్సిటీ కేంద్రంగా ఏర్పడిన పిడిఎస్‌యు తన 50ఏళ్ల అర్థ శతాబ్ద ఉత్సవాలను ఘనంగా జరుపుకుందన్నారు. 2013లో రెండుగా చీలిన పిడిఎస్‌యు, ప్రస్తుతం రెండు కార్యావర్గాలు నెల్లూరు నగరంలో ఈ నెల 14న విలీన సభ నిర్వహిస్తున్నామన్నారు. పిడిఎస్‌యు సంఘం చరిత్రలో ఇదొక చారిత్రాత్మకమైన సందర్భమన్నారు. ఈ ఐక్యత దేశంలో ఉన్న మరెన్నో విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు తోడ్పాటునందిస్తుందన్నారు. దీని ద్వారా దేశంలో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. దేశంలో నిరుద్యోగం, అవినీతి పెరిగిపోయిందన్నారు. కావున నెల్లూరు నగరంలో 14న జరిగే విలీన సభలో విద్యావంతులు, మేధావులు, విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్య వాదులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిరణ్, రాకేష్, చరణ్, అన్వేష్ తదితరులున్నారు.

## శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి11,ప్రబాతవార్త**



లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీసు బ్రహ్మణ్యస్వామివారికి ఈ విశష్ట అభిషేకం మరియు పూజదికాలు దేవస్థానం సేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజల జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లబిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలిసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలగాలని, వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## మామిడిపూత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతుశిక్షణ

**వెల్దుర్తి, ఫిబ్రవరి11,ప్రభాతవార్త :**



వెల్దుర్తి, ఓర్వకల్లు మండలాల్లో మామిడి పూత, పిందె సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంగళవారం రైతుశిక్షణ కార్య క్రమాలు నిర్వహించారు. ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ, వెల్దుర్తి మండలంలోని సిద్దనగట్టు గ్రామాల్లోని రైతులకు శిక్షణ కార్యక్రమంతో సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహానంది, ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్త ఠాగూర్ నాయక్ హాజరై రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మామిడిపూత సమయంలో తేనెమంచు పురుగు ఆశించకుండా ఇమిడాక్లోప్రిడ్ 0.3ఎంఎల్, లేదా ఫిప్రోనిల్ 2ఎంఎల్, కార్బెండిజెమ్ 1 గ్రాము నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. పూత సమయంలో అనవసరం పిచికారి చేయరాదన్నారు. పిందె కట్టిన తర్వాత సూక్ష్మపోషకాలైన మాంగో స్పెషల్ లేదా ఆగ్రోమిన్ మాక్స్ లేదా ఫార్ములా-4 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. మామిడి తోటల ప్రక్కన బొప్పాయి, జామ, సీతాఫలం తోటలుంటే ఈగ ఆశించే అవకాశం ఎక్కువగా ఉందని దీని నివారణకు లింగాకర్షన బుట్టలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి రామాంజనేయులు, ఉద్యాన అధికారులు అనూష, నరేష్ , ఆయా గ్రామాల ఉద్యాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి11,ప్రభాతవార్త**



శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు మంగళవారంనాడు కర్ణాటక రాష్ట్రం సింధునూరు వాస్తవ్యులు కె.బృందం అనుదాత రూ.1,00,116/-ల విరాళమును పర్యవేక్షకులు మల్లికార్జునకు అందజేసారు. విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలి-ఏఓ అక్బర్‌బాష

**వెల్దుర్తి, ఫిబ్రవరి11,ప్రభాతవార్త**



ప్రతి రైతు విశిష గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాష తెలిపారు. స్థానిక రైతుసేవా కేంద్రంలో మంగళవారం రైతుసేవా కేంద్రం సిబ్బంది చేపట్టిన విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదును ఏఓ అక్బర్‌బాష పరిశీలించారు. ఈ సందర్బంగా ఏఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతుసేవా కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. కేంద్ర, రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నమోదు కార్యక్రమం చేపట్టామన్నారు. భూ ఆధారిత వ్యవసాయ రాయితీ పథకాలైన పిఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాతసుఖీభవ, పంటలభీమా, పంటరుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మసేద్యంపై రాయితీ, పంటరుణాలు, పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో గల రైతుసేవాకేంద్రాల సిబ్బందిని రైతులు తమ ఆధార్‌కార్డు, ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్, భూమి రికార్డులు వివరాలు(పట్టాపాస్‌బుక్ లేదా 1బి)తో వెళ్లి సంప్రదించి రైతు గుర్తింపు సంఖ్య పొందాలన్నారు.

## మాలల గర్జన కరపత్రాలు విడుదల

**చాగలమర్రి, ఫిబ్రవరి11, ప్రభాతవార్త**



ఈనెల 23వ తేదీన జరిగే మాలల యుద్ధగర్జన సభకు సంబంధించిన కరపత్రాలను మాల మహానడు నాయకులు ప్రసాద్, ప్రభుకాంత్‌లు మంగళవారం చాగలమర్రిలో విడుదల చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ హలోమాల చలో కర్నూలు మాలల గర్జన కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో వివిధ గ్రామాలకు చెందిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయరాజు, కోగిలప్రసాద్, దశమిప్రసాద్, రాజు, సావిత్రి, తదితరలు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామాల్లోకి సామిజిక తనిఖీ బృందాలు

**పాములపాడు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః**

పాములపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో నేటి నుంచి సామాజిక తనిఖీ బృందాలు పర్యటిస్తాయని ఏపీవో విమలమ్మ తెలిపారు. మంగళవారం స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ 2023 మార్చి నుండి 2024 ఏప్రిల్ వరకు మండలంలోని 14 గ్రామ పంచాయితీల్లో జరిగిన పనులపై 18వ విడత సామాజిక తనిఖీ జరగనుందని తెలిపారు. 32 రకాల పనులకు సంబంధించి రూ.8.37 కోట్ల పనులు చేయడం జరిగిందన్నారు. ఈనెల 20 వరకు సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈనెల 21న మండల కేంద్రంలో బహిరంగ సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించబడునని తెలిపారు. ఈతనిఖీ బృందంలో ఒక ఎస్ఆర్పీ, 6 డిఆర్పీలు, నలుగురు విఎస్ఏలు ఉంటారన్నారు. గ్రామాల్లో అందరు సహకరించాలని తెలిపారు.

## డెంగ్యూ, మలేరియాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**చాగలమర్రి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**



డెంగ్యూ, మలేరియా పలు వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలపి జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు తెలిపారు. మంగళవారం మండలంలోని ముత్యాలపాడు గ్రామసమీపంలో ఉన్న బర్డ్స్ ఉన్నతపాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలోని సిబ్బంది గృహాల పరిసరాలను, మురికిగా ఉన్న ప్రాంతాలను, పలు వాటిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బర్డ్స్ పాఠశాలలో ఆయాగా పనిచేస్తున్న పెద్దక్కకు డెంగ్యూ వ్యాధి సోకినట్లు సమాచారం అందడంతో పాఠశాలను తనిఖీ చేశామన్నారు. పెద్దక్క వైయస్ఆర్ జిల్లాలోని సొంత గ్రామానికి వెళ్లిపోవడంతో ఆమె వివరాలను వైఎస్ఆర్ జిజిల్లా మలేరియా అధికారికి సమాచారం అందించామన్నారు. అలాగే పాఠశాల పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి అబేట్ మందును పిచికారి చేయించామన్నారు. అలాగే పరిసరాలలోని కొబ్బరిచిప్పలు, ప్లాస్టిక్‌డబాలు, చెత్తాచెదారాన్ని కాల్చివేశామన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి, ఆరోగ్యవిస్తరణాధికారి జి.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎఎన్ఎం సుహాసిని, ఆరోగ్య కార్యకర్తలు రమాదేవి, వీరమ్మ, బర్డ్స్ సిబ్బంది ఉన్నారు.

## సకాలంలో సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

**కొత్తపల్లె, ఫి బ్రవరి 11, ప్రభాతవార్తః**




సకాలంలో సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యానశాఖ భవనవాసి కెవికె ప్రిన్సిపాల్ కో-ఆర్డినేటర్ కె రాఘవేంద్ర, సీనియర్ ప్రాజెక్టు అఫీసర్ సురేంద్ర అన్నారు. వారు మంగళవారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో ఉద్యానశాఖ ఏవో చందన, వ్యవసాయశాఖ ఏవో మహేష్ ఆద్వర్యంలో ఉల్లిసాగులో మెలకువలపై రైతు శిక్షణ కార్యక్రమం నిర వ్యహించారు. ఈసందర బ్ంగా వారు మాట్లాడుతూ ఉల్లిపంటలో సరైన మెలకువలు పాటిస్తే అధికదిగుబడులు పొందవచ్చని ఉల్లినాటుకునే ముందు దుక్కిలో ట్రైకోడెర్మావిరిడి తప్పక వాడాలన్నారు. ఉల్లినాటుకున్న 30 రోజుల తర్వాత ఒక బ్యాగ్ సల్ఫర్ పది కేజిలు వేసుకోవాలన్నారు. ఉల్లిలో తామర పురుగులు అశించినట్లయితే నీలిరంగు జిగురు అట్టలు అమర్చుకోవాలన్నారు. వేపనూనే, 10 వేల పిపిఎం 200 ఎంఎల్ ఒక ఎకరా చొప్పున పిచికారి చేసుకోవాలన్నారు. గడ్డ కుల్లుతున్నట్లయితే సైకోడెర్మావిరిడి 22 కిలోలు 20 కేజిల ఇసుకతో కలిపి పొలంలో చల్లుకోవాలన్నారు. అనంతరం ఉల్లిసాగులో మెలకువలు గురించి రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మహమ్మద్ షఫీ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా జంబులాపరమేశ్వరీ దేవి అమ్మవారి వేడుకలు

– వరిమడి బురదలో నడుచుకుంటు వస్తున్న భక్తులు



**రుద్రవరం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన రుద్రవరం సమీపంలోని నల్లమల ఆటవీ తీర ప్రాంతంలో వెలసిన శ్రీజంబులాప రమేశ్వరీదేవి వేడుకలను మంగళవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. జంబులాపరమేశ్వరీదేవి అమ్మవారిని కొలిచే భక్తులు పౌర్ణమిరోజున అమ్మవారిని కోరిన కోర్కెలు తీర్చే కొంగుబం గారంగా కొలుస్తారు. ఇందులో భాగంగా ఆలయ నిర్వాహకుల సహకారంతో పూజారులు అమ్మ వారిని నూతన పట్టువస్త్రాలు, అభరణాలు, పూలమాలలతో అంగరంగవైభవంగా అలంకరించారు. అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్న భక్తులు భక్తి శ్రద్దలతో అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు రుద్రవరం గ్రామంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలు అలాగే ఆళ్లగడ్డ నంద్యాల తదితర సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు పరమాన్నం, పులిహోర, పెరుగన్నం ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పించారు.

**అమ్మవారిని దర్శించుకోవాలంటే గట్లవెంట వరమడి బురదలో నడవాల్సిందేః**

-అమ్మవారి గుడికి రహదారి ఏర్పాటు చేస్తే భక్తుల సంఖ్య పెరుగుతుందిః ఇంటి దైవమైన శ్రీజంబులాపరమేశ్వరీదేవి అమ్మవారిని దర్శించుకోవాలంటే పొలం గట్ల వెంట వరమడి బురదలో నడవాల్సిందేనని భక్తులు అవేదన వ్యక్తం చేశారు. అమ్మవారి గుడి వరకు శ్వాశత రహదారి ఏర్పాటుచేస్తే అమ్మవారి దర్శనం కొరకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. గ్రామానికి సమీపంలోని నల్లమల అటవీతీర ప్రాంతం కావడం అమ్మవారి గుడికి చుట్టు పంట పొలాలు ఉండడంతో అమ్మవారి దర్శనం కొరకు భక్తుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. గతంలో అమ్మవారి దర్శనానికి వచ్చేందుకు రహదారి సౌకర్యవంతంగా ఉండేదని ప్రస్తుతం రహదారి లేకుండా సమీప రైతులు పంటను సాగుచేయడంతో దర్శనానికి వచ్చే భక్తులు, బోనాలు, ముడుపులు ఎత్తుకొని గట్ల వెంట భయం భయంతో గుడివద్దకు చేరుకుంటునాన్నరని తెలిపారు. అమ్మవారిని దర్శించుకోవాలంటే రహదారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గుడి వరకు శాశ్వత రహదారి ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. అమ్మవారి గుడికి రహదారి ఏర్పాటు చేసేందుకు దాతల సహకారం ఉంటే రహదారి ఏర్పాటు చేస్తామని అమ్మవారి దయతో దాతలు ముందుకు వస్తే అలాగే పాలకులు, అధికారులు స్పందించి సహకారం అందిస్తే భక్తులకు సౌకర్య వంతంగా ఉండేలా వచ్చే ఏడాది పౌర్ణమి లోగ రహదారి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## ప్రతి గ్రామ పంచాయితీలో ఐదు ఫారంపండ్‌లు ఏర్పాటు చేయాలని

–ఏపీడి సాంబశివరావు



**రుద్రవరం, ఫిబ్రవరి 11ః ప్రభాతవార్తః** మండల పరిధిలోని ప్రతి గ్రామ పంచాయితీలో ఐదు ఫారంపండ్‌లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీడి సాంబశివరావు ఉపాధి సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంల మంగళవారం ఉపాధి పనులపై ఎంపీడిఓ భాగ్యలక్ష్మీ, ఏపీఓ సాంబశివరావు ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వంద రోజులు పూర్తికాని కూలీలకు మిగిలివున్న కూలీలు పూర్తిచేసేలా ఉపాధి పనులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఎంపీడిఓ భాగ్యలక్ష్మీ తెలిపారు. ప్రతి గ్రామంలో తప్పనిసరిగా వందమందికి పనులు కల్పించాలని అలాగే కూలీలకు పనులు కల్పించేందుకు పనులు గుర్తించాలని గ్రామాల్లో చేపట్టాల్సిన పలు అంశాలపై సిబ్బందికి సూచించామని ఏపీడి తెలిపారు. ఈసమావేశంలో ఏపీఓ ప్రతాప్, ఈసి సుబ్బన్న, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## నూతన విద్యావిధానంతో పేద విద్యార్థులకు దూరమవుతున్న విద్య

– ప్రభుత్వ విద్యాసంస్థలు నిర్వీర్యం – హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి
– ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా




**ఆలూరు,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** నూతన విద్యావిధానంతో పేద విద్యార్థులకు విద్య దూరమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా అన్నారు. మంగళవారం పట్టణంలోని డిగ్రీ కళాశాల నందు ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఉమేష్ అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ 8వ మండల మహాసభలను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మాట్లాడుతూ నూతన విద్యావిధానంతో విద్య మొత్తం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ చేతిలోకి వెళ్లిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యను వ్యాపారం చేసి కార్పొరేటీకరణతో డబ్బే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారని విమర్శించారు. యూనివర్సిటీలు వ్యాపార కేంద్రంగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు బడి బయట ఉండాలని కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. విద్య వ్యాపారం అయిపోవడంతో ఫీజులు కడితేనే సర్టిఫికేట్లు ఇస్తామన్న స్థాయికి యాజమాన్యాలు దిగజారిపోయాయని మండిపడ్డారు. 78సం॥ల స్వతంత్ర భారత దేశంలో డబ్బుంటే ఒక విద్య లేని వారికి మరో విద్య అన్నట్లు తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో తల్లికి వందనం నూతన ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ఎన్‌సిఆర్‌టి పుస్తకాల్లో చరిత్రను వక్రీకరించడం దుర్మార్గమన్నారు. అలాగే ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మైనా మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. డిగ్రీ విద్యార్థులకు రూ.3480కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయన్నారు. ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థుల సర్టిఫికేట్లు కళాశాలలో నిలిచిపోయాయన్నారు. ఉపాధి లేక రోడ్లపై తిరుగుతున్నారన్నారు. సొంత భవనాల్లో ప్రభుత్వ హాస్టల్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు బసవరాజు, కోటయ్య, పరమేష్, మల్లికార్జున, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇంటి స్థలాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

–మంత్రాలయం తహశిల్దార్ రవి



**మంత్రాలయం, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** గత ప్రభుత్వం హయంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలాలను లబ్దిదారులు విక్రయిస్తే వారిపైచర్యలు తప్పవని మంత్రాలయం తహశిల్దార్ సల్కాపురం రవి అన్నారు. మంగళ వారం స్థానికి రెవిన్యూ కార్యాలయం లో విఆర్‌ఓలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరిట మండలంలోని వివిధ గ్రామాల్లో 1.5సెంట్ల ఇంటి స్థలాలను లబ్దిదారులకు మంజూరు చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆదేశాల మేరకు గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలాలపై ఆయా గ్రామాల విఆర్‌ఓలు విచారణ చేయాలన్నారు. ఇంటిస్థలం పొందిన లబ్దిదారులకు ఎక్కువ మొత్తంలో పొలంవుందా, కారు, ఏసి తదితర వివరాలు సేకరించాలన్నారు. ఎవరైనా ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలాలను విక్రయించారా, ఎవరెవరు కొనుగోలు చేశారు తదితర వివరాలను తెలుసుకోవాలన్నారు. ఇంటిస్థలం విక్రయించిన, కొనుగోలు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కావున విఆర్‌ఓలు ఇంటి స్థలాలపై పూర్తి సమాచారం తెలుసుకొని నివేదిక తయారు చేయాలని సూచించారు. డిటి గురురాజారావు, ఆర్‌ఐ ఆదాము, మండల సర్వేయర్ అశోక్ విఆర్‌ఓలు భీమన్నగౌడు, నరసప్ప, ఆనందు, భీమయ్య, నాగేష్, హరిత, పుష్పలత, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా.. గ్రామాల అభివృద్ధి..!

**- మండలానికి అన్నివిధాల సహాకారం అందిస్తాం**



**కొత్తపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః** టిడిపి ప్రభుత్వం పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతుందని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని ఎదురుపాడు గ్రామంలో సచివాలయం రైతు సేవా కేంద్రాన్ని, దుద్యాలలో సచివాలయాల నూతన భవనాలను ప్రారంభించారు. ముందుగా నూతన భవనాలకు శిలాఫలాతో రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అదేవిధంగా ఎదురుపాడు రైతుసేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, చిరుధాన్యాలను పరిశీలించారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి మండలం వెనకబడిన మండలమని ఈ మండలాన్ని అన్నివిధాలుగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందేవిధంగా కృషిచేస్తానన్నారు. ఈమండలంలో సుదీర్ఘకాలంగా విద్యుత్ సప్లయి లేని గ్రామాలకు టిడిపి ప్రభుత్వం వచ్చాక విద్యుత్ సప్లయి ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే కొలనుభారతి క్షేత్రానికి కోటి రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసేందుకు ముందుకు సాగుతున్నామన్నారు. మండలంలోని ఎదురుపాడు, జడ్డువారిపల్లి, కొక్కెరంచ గ్రామాలకు ఎత్తిపోతల పథకాల మంజూరు కొరకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులకు కరెంటు లోఓల్టేజ్ సమస్య ఉన్నందున దుద్యాల గ్రామంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. సిద్దాపురం చెరువు నుంచి శివభాస్యం సాగర్ ప్రాజెక్టుకు నీటి సరఫరా కోసం కనెక్టింగ్ కాల వ ఏర్పాటుచేసి మండలాన్ని సస్యశ్యామలం చేసేందుకు కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు షేక్ నాజియా, చందమాల శోభలత, ఎంపీపీ కుసుమలత, జడ్పీటిసి సోమల సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సింగారం వెంకటరమణ, చిమె మ్మ జయమ్మ, పిఆర్‌డిఈ ధని బాబు, ఏడిఏ ఆంజనేయ, ఎంపీడిఓ మేరీ, తహశీల్దార్ ఉమారాణి, టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, దుద్యాల వైస్ ప్రసిడెంట్ మన్సూర్ బాష, టిడిపి మాజీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, టిడిపి నాయకులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలలో పోషకాహారం అందించాలి

**: గ్రోత్ మానిటరింగ్ అవగాహన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య**



**కర్నూలు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** అంగన్వాడి పిల్లలకు సక్రమమైన పోషకాహారాన్ని అందించాలని, వారి వారి వయసుకు తగ్గ పొడవు , బరువు కొలతలు సక్రమముగా తీసుకొని పోషణ ట్రాకర్ లో ఎక్కించాలని , వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఉదయం వెల్దుర్తి , కోడుమూరు , కర్నూలు ప్రాజెక్టుల అంగన్వాడి కార్యకర్తలు ,సూప ర్వైజర్లు ,సిడిపివోల శిక్షణ కార్యక్రమం ను జాయింట్ కలెక్టర్ బి .నవ్య జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. పిల్లల వయసుకు తగ్గ బరువు , పొడవు లను కొలిచి జిల్లా జాయింట్ కలెక్టర్ కు చూపించారు .జాయింట్ కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ. మన రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలతో పోల్చినప్పుడు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణులకు, బాలింత లకు మంచి పోషకాహారాలను అందిస్తోం దని కావున మన రాష్ట్ర పిల్లలు, గర్భిణీలు, బాలింతలు , సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉండాలని ఆ విధంగా అంగన్వాడి సిబ్బంది మొత్తం కృషి చేయాలని ఇందులో ఎటువంటి తప్పులు పొరపాట్లు జరగరాదని ఆదేశించారు. అంగన్వాడి పిల్లల వయసుకు తగిన పొడవు , బరువు సక్రమంగా రికార్డు చేసి పోషణ ట్రాకర్ లో పొందుపరచాలని ఆదేశించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడి సిబ్బంది అందరూ పిల్లల కొలతలు తీసుకొని అవి వారి వయసుకు తగ్గ విధంగా ఉన్నవా లేవా పరీక్షించుకోవాలని ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే స్థానికంగా ఉన్న ఆరోగ్య కేంద్రాల తెలియజేయాలని , వారి సూచనలు మేరకు వారికి ఆరోగ్యపరమైన తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యాలు బాగుగా ఉండే విధంగా ప్రతిరోజు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లల బరువు , పొడవులు కొలిచే సాధనాలైన ఇన్ఫెంటో మీటర్ , స్టిడో మీటర్ ద్వారా ప్రత్యక్షంగా పిల్లలబరువు పొడవు కొలుచు విధానాన్ని చూపించారు. పోషణ ట్రాక్టర్ పిల్లల పొడవు బరువు నమోదు చేసే విధానాన్ని వివ రించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కోడుమూరు, వెల్దుర్తి, కర్నూలు ప్రాజెక్టు లకు చెందిన సిడిపిఓ లు వరలక్ష్మమ్మ, అనురాధమ్మ ,మద్దమ్మ ,బాలమ్మ , నరసమ్మ మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# అందరికీ ఆమోద యోగ్యమైన నిర్ణయం తీసుకుంటాం

**- ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్**
**- చెట్నహళ్ళి స్మశాన వాటిక స్థల పరిశీలన**




**మంత్రాలయం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో నెలకొన్న స్మశాన వాటిక స్థల వివాదంలో అన్ని కులాలకు ఆమోద్య యోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నారు. మంగళవారం డిఎస్‌పి ఉపేంద్రబాబుతో కలిసి వివాదంలో ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించారు. అంతకుముందు స్థానిక రెవిన్యూ కార్యాలయంలో ఎస్‌సిలు, బిసి కులాలతో విడివిడిగా ప్రత్యేక చ ర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి నివసిస్తున్న గ్రామంలో ఇటువంటి సమస్య రావడం చాలా దారుణమన్నారు. గ్రామంలోని ఎస్‌సిలు, బిసి కులాలు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ విచారణ చేపట్టామన్నారు. గ్రామంలోని స.నం 113,125,126 భూములను పరిశీలన చేశామన్నారు. మరోమారు గ్రామపెద్దలు, అధికారులతో వివరంగా చర్చించి అందరికీ అమోద యోగ్యమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. అప్పటివరకు ఈస్థలాలపై ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినా, వివాదాలకు వెళ్ళినా సహించేది లేద న్నారు. ఈకార్యక్రమంలో సిఐ రామాంజులు, ఎస్ఐ శివాంజిల్, తహశిల్దార్ రవి, విఆర్ఓ భీమయ్య, మండల సర్వేయర్ అశోక్, గ్రామ ఎసర్వేయర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలపై విధ్యార్థులకు అవగాహన




**మంత్రాలయం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రకృతి వైపరీత్యాలపై విధ్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏపిఎస్‌డిఆర్‌ఎఫ్ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్ స్ ఫోర్ స్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఏపిఎస్‌పి కర్నూలు, ఆర్ఎస్ఐ చంద్రశేఖర్‌నాయక్ సూచనల మేరకు ఎవరికైనా గుండెపోటు వచ్చినప్పుడు, విపరీతమైన వరదలు వచ్చినప్పుడు ఏ విధంగా ప్రాణాలను కాపాడాలో రెస్క్యూటీంతో విధ్యార్థులకు వివరించారు. అదేవిధంగా భూకంపాలు, నీటిలో మునిగినప్పుడు, ప్రాణాలు ఎలా కాపాడాలో తెలియజేశారు. విద్యుత్‌షాక్‌కు గురైనప్పుడు, బహుళ అంతస్థులపై నుండి పడిన ప్పుడు, మంటలు వ్యాపించినప్పుడు ఎలా కాపాడాలో స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి ఛైర్ మన్ మ్రడి నతా నియేలు. విఆర్ఓ భీమన్నగౌడు, ఇంఛార్జ్ హెచ్ఎం విఠోభారావు ఉపా ధ్యాయులుగోట్ల చంద్రశేఖర్, వీరేష్‌రావు, భూషణం, ఈరన్న, అనూ రాధ, అరుణాదేవి, సంధ్యారాణి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా భీష్మఏకాదశి వేడుకలు



**కొత్తపల్లె, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః** కొలనుభారతి క్షేత్రంలో మంగళవారం కాకనూరు పీఠాధిపతి శివయోగేంద్ర సరస వ్తీ స్వామి ఆధ్వర్యంలో భీస్మ ఏకాదశి వేడుకలు వైభంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి పంచామృతంతో అభిషేకం నిర్వహించి అమ్మవారిని ప్రతే ్యక అలంకరణలో అలంకరించారు. గణపతి చండీ మహాసరస్వతీ హోమాలు నిర్వహిం చారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భీస్మఏకాదశి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దరి ్శంచుకొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ పాలక మండలి చైర్మన్ వెంకటనాయుడు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

**చిప్పగిరి, ఫిబ్రవరి, 11, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చిప్పగిరిలో ఆలూరు గుంతకల్ రోడ్డు నందు ఉన్న పెట్రోల్ బంక్ వద్ద జరిగిన ప్రమాదంలో యువకునికి గాయాలయ్యాయి. అందిన సమాచారం మేరకు బిల్లోన గ్రామానికి చెందిన రమేష్ (31) అనే యువకుడు గుంతకల్ నుండి



బిల్లోనకు వెళ్తున్న సమయంలో పెట్రోల్ బంక్ సమీపాన గొర్రెలు అడ్డు రావడంతో అదుపుతప్పి కింద పడ్డ యువకునికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఒకే గొర్రె మృతి చెందింది. ప్రమాదాన్ని గమనించిన వారు 108కి కాల్ చేయడంతో గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రికి గాయపడిన యువకుడ్ని తరలించారు.

# ప్రభుత్వ నిబంధనలకు పాతర-వారు చెప్పిందే వేదం..!?

**: టన్ను రూ 350నుండి 400వసూలు**
**: ఆన్‌లైన్ బిల్లు అడిగితే అదేమిట.. మ్యాన్‌వల్ బిల్లులే.. లేదంటే గమ్మున లగేత్తు?**
**: బయట నుండి తెస్తే వినయోదారులను భయపెట్టుతున్న ఇసుక డంపు యాజమానులు**



**నంద్యాల. పిబ్రవరి 11, ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్ర ప్రజలకు ఇసుక కష్టాలనుండి గట్టెక్కిస్తామని ఎన్నికల ప్రచారములో చెపినట్లుగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన పిదప ఇళ్ల నిర్మాణదారులకు అలాగే బేల్‌దారుల కష్టాలను తీర్చడానికి ప్రభుత్వం ప్రజలకు ఇసుక కష్టాలు తీర్చుతూ కొన్ని నిబందన మేరకు ఇసుక డంపు యార్డలను ఏర్పాటు చేసింది అయితే ఇసుక డంపు టెండర్లు దక్కించుకున్న కొందరు తెలుగు తమ్ముళ్లు నిబందనలకు పాతర వేస్తు ప్రజలను నిలువునా దోచుకుంటున్నా సంబందిత అధికారులు చూస్తున్నారే తప్ప దానిపై చర్యలు ఎక్కడ కనిపించడము లేదు అలాంటి జిల్లాకేంద్రములోని అయ్యలూరు మెట్ట వద్ద నిత్యము జరుగుతున్నతంతు ఇది. రాష్ట్ర వ్యాప్తంగా ఇసుకను సులభతరము చేయడానికి కూటమా ప్రభుత్వం ఇసుక డంపులను ఏర్పాటు చేసింది. అందులో బాగంగా జిల్లా కేంద్రమైన నంద్యాలకు సమీపములో ఉన్న అయ్యలూరు మెట్ట వద్ద ఈడంపును ఏర్పాటు చేసింది. అయితే ఇక్కడికి వెళ్లిన ప్రజలను అక్కడ నిలువునా దోచుకుంటున్నారనే అరోపనలు వినిపిస్తున్నాయి. బారీగా విరనియోగ దారుల నుండి దోచుకుంటున్నా జిల్లా అధికారులు చూస్తునే ఉన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రేఊటు కంటే అదనముగా టున్నుకు రూ 350నుండి రూ 400ల వరకు వసూలు చేపస్తున్నారని వినయోదాల రుల గగ్గోలు పెడుతున్నారు. దీనికి తోడు అన్‌లైన్ బిల్లులు అడిగితే అవి ఎక్కడ దొరుకుతాయని మా దగ్గర మ్యాన్వల్‌బిల్లు మాత్రమే ఉంటాయి చేతనైతే కొనుగోలు చేయి లేకుండా జంప్ చేయి అంటు బెదిరి స్తున్నారని భవననిర్మాణ కార్మికులు అరోపిస్తున్నారు. ఇక్కడ ఇంత దొపిడీ జరుగుతున్నా అటువైను అదికా రులు కన్నెత్తి కూడా చూడటము లేదని విమర్శ లున్నాయి. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వినియోదారులకు మేలు చేయాలన్నా లక్ష్యంతో ఉచిత ఇసుక పాలసీని ప్రవేశపెడితే డంపు యాజమానులు మాత్రం ప్రభుత్వానికి అప్రతిష్ట తెచ్చే విదముగా అనకమాలకు పాల్పడుతున్నారని అంటున్నారు. అంతే కాకుండానంద్యాల పట్టణంలోకి బారీ వాహనాల ద్వారా ఇసుకను డంపు యారు డ్ నుంచి తెచ్చి ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు అక్రమార్కులు అక్కడక్కడ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసి వినయోదారులకు అగదిక రేట్లకు అమ్ముకుంటున్నారు. ఇసుక డంపు నుండి ట్రాక్టర్ల ద్వారా కాకుండా బారీ వాహనాల ద్వారా కూడా వినియోగదారులు పట్టణ పరిసర ప్రాంతాలకు ఇసుకను తెచ్చుకోవచ్చా? ఇసుక దంను యాజమానులు అదిక రేట్లకుఅమ్ముకున్నారని తెలిసిన బయటి నుంచిట్రాక్టర్లు మరియు లారీల ద్వారా ఇసుకను తెచ్చుకుంటున్న విరనియోగదారుల వాహనాలను రాత్రో వెళ్లల్లో స్కార్పియోవాహనంలో కొంత మంది రౌడీలను పెట్టి డంపు యజమానులు అడ్డుకుంటునట్లు తెలుస్తోంది. తమ అవసర నిమిత్తం కొంత మంది వినియోగదారులు లారీల ద్వారా ఇసుకను పట్టణానికి తెచ్చుకుంటే అ లారీలను అడ్డుకొని డంపు యజమానులు ఇసుకను తమ డంపులో బలవంతంగా అన్‌లోడు చేసుకుంటున్నట్లు సమా చారము, అక్రమంగా ఇసుకను తరలించే వారిపై పోలీసులు గానీ మైనింగ్ అధికారులుగానీ చర్యలు తీసుకోవాలి కాని తీసుకున్న దాఖలాలు ఇప్పటి వరకు లేవు. అంతేగాని చట్టాని తమ చేతుల్లోకి తీసుకుని ఇసుక డంపు యజమానులు వినయోదారులను భయభ్రాంతులకు గురిచేయడం ఏమిటని పట్టణంలో జోరుగా చర్చ సాగుతుంది. ఇప్పటికైన పోలీసులు, మైనింగ్ అధికారులు ఇసుక డంపు అక్రమార్కులపై చర్యలు తీసుకుని వినియోగదారులను ఇసుక యాజమానుల చేతి నుండి రక్షించాల్సిన బాద్యత పోలీసులపైన ఉందని అ దిశలో చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారికి.. పట్టువస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే



**కోడుమూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి తిరుణాలను పురస్కరించుకొని మంగళవారం కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అమ్మవారి సన్నిధిలో పట్టువస్త్రాలను సమర్పించారు. ముందుగా పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, టిఎన్‌టియుసి నాయకులు బడెసాగౌడ్ కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక హోటల్ నుంచి మండలంలోని ఆయా గ్రామాల నుంచి భారీగా తరలొచ్చిన టీడీపీ శ్రేణులతో కలిసి పట్టణ పురవీధుల గుండా అమ్మవారి సన్నిధికి భారీ ప్రదర్శనగా వెళ్లారు. ఈ ప్రదర్శనలో డప్పు చప్పట్లు ఎంతో సందడి చేశాయి. ప్రదర్శనల్లో కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం అమ్మవారి సన్నిధి దగ్గర ఆలయ ధర్మకర్తలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే తీసుకొచ్చిన పట్టు వస్త్రాలను పూజారులకు అందంచి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తరవాత ఆలయ ప్రాంగణాలను, అమ్మవారి రథోత్సవాలను పరిశీలించి, ఆలయ ధర్మకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు తాహశీల్దార్ వెంకటేష్ నాయక్, విర్వోలు ఎల్లప్ప, నారాయణ, స్థానిక టీడీపీ నాయకులు గోపాల్‌నాయుడు, శంకర్‌రెడ్డి, మాల మునుస్వామి, ఇ.రవీంద్ర, బలరామ్, లింగం బాలక్రిష్ణయ్య, డీలర్ క్రిష్ణ, కౌలుట్ల, బ్రీటీష్‌రాముడు, మధు, నారాయణ, వర్కూరు క్రిష్ణ, లద్దగిరి పెట్టెక్రిష్ణ, పట్టె మధు, ఆలయ ధర్మకర్తలు కావా నాగరాజు, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 25,300 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరు-డిఈఓ

**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 11, ప్రభాతవార్త** జిల్లాలో 457 ప్రభుత్వ,ప్రయివేట్ పాఠశాలలకు చెందిన 25,300 మంది విద్యార్థులు 131 పరీక్షా కేంద్రాల్లో పది పరీక్షలు వ్రాసేందుకు హాజరు కానునన్నా రని డిఈఓ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని కస్తూరీభా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాలలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయా పాఠశాలలో నిర్వహిస్తున్న స్టడీ అవర్స్ క్లాసులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులు పాఠశాలకు ఆలస్యంగా వస్తున్నారని, వారు సకాలంలో పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రిన్సిపల్ రమేష్‌కు సూచించామన్నారు. ప్రభుత్వం వంద రోజుల కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, అందులో భాగంగా విద్యార్థులకు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటీవల అన్ని సబ్జెక్టులకు సంబందించిన ఉపాధ్యాయులకు ఓరియేంటేషన్ ప్రోగ్రాం నిర్వహించామన్నారు. మండల్లాలోని ప్రతి పాఠశాలలో చదువుతున్న పది విద్యార్థులను మండల స్థాయి అధికారులు దతత్త తీసుకునేందుకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఎస్‌సిఈఆర్‌టి ద్వారా ప్రభుత్వం అందించిన మెటీరీయల్‌లోని కశ్చన్ బ్యాంక్ ద్వారా విద్యార్థులకు స్లిప్ టెస్టులు నిర్వహిస్తున్నామన్నారు. పదవ తరగతి విద్యార్థులను ఎ,బి,సి,డి గ్రూపులుగా విభజించి విద్యా భోదించడం జరుగుతుందన్నారు. వెనుక బడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతందన్నారు. డి గ్రూపుకు చెందిన విద్యార్థులలో ఒక్కరు లేకా ఇద్దరిని ఉపాధ్యాయులు దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. సెలవు రోజుల్లో కూడా పది విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహణతోపాటు వారికి మధ్యాహ్న భోజనం పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మద్దిలేటి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రమేష్, ఎస్ఓ యశోద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ జాతరలో జాగ్రత్తలు పాటించాలి..

**- కోసిగి రేణుకా ఎల్లమ్మ గుడిని సందర్శించిన డిఎస్‌పి**




**కోసిగి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త** కోసిగిలో జరుగనున్న శ్రీ రేణుకా ఎల్లమాంబ రథోత్సవంలో జాగ్రత్తలు పాటించి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డీఎస్‌పి ఉపేంద్రబాబు సూచించారు.. ఈ నెల 17న కోసిగిలో జరుగనున్న శ్రీ రేణుకా ఎల్లమ్మజాతరను పురస్కరించుకుని డిఎస్పీ ఉపేంద్రబాబు మంగళవారం గుడిని సందర్శించి పలు సూచనలు చేసారు.. కోసిగి సిఐ మంజునాథ్, ఎస్ఐ చంద్రమోహన్‌లతో కలసి డిఎస్‌పి ఉపేంద్రబాబు రేణుకా ఎల్లమ్మ దేవాలయ పరిసరాలను, రథోత్సవం జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు.. అనంతరం అలాగే జాతర విషయాన్ని దేవాలయ అర్చకులైన మూర్తిగౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు.. జాతరకు సంబందించి అర్చకులకు పలు సూచనలు చేసారు.. అలాగే పోలీసు బందోబస్తుకు సంబందించి సిఐ, ఎస్ఐలను వివరాలను అడిగి తెలుసుకున్నారు.. ముఖ్యంగా జాతరకు వచ్చే భక్తులకు సరైన వసతులుకల్పించేలా గుడి నిర్వహకులు, అర్చకులకు సూచించాలన్నారు.. మంచినీరుతో పాటు భద్రత ఏర్పాట్లును సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా వాహనాలను ఊరి వెలుపలనే నిలిపేలా పార్కింగ్‌ను ఏర్పాటు చేయాలన్నారు.. ఎల్లమ్మ అవ్వ దర్శనంచేసుకునే భక్తులకు ఆటంకం కలుగకుండా ప్రశాంతంగా దర్శనం జరిగేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసులకు ఆదేశించారు..

# పదవతరగతి ప్రీఫైనల్ పరీక్షల పరిశీలన

**: పాఠశాలల ఆకస్మిక తనిఖీ జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రెడ్డి**



**ఆత్మకూరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** పది పరీక్షలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాదించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాక అధికారి పి.జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని హైస్కూలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్న బోజనం నాణ్యతగా వండాలని వంట కార్మికులకు ఆదేశించారు. వెంకటాపురం పాఠశాలను సందర్శించి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి మంచి ఫలితాలను తీసుకోని రావాలని సూచించారు. ఈయన వెంటా ఎంఈఓ బాలాజి నాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పావన లక్ష్మినరసింహస్వామి దేవస్థానం నందు 19న స్వాతినక్షత్ర వేడుకలు

**బనగానపల్లె, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని రవ్వలకొండ సమీపంలో గల శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన లక్ష్మినరసింహస్వామి దేవస్థానం నందు ఈనెల 19వ తేది బుధవారం స్వాతినక్షత్ర వేడుకలు నిర్వహించనున్నట్లు దేవస్థాన వ ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్



అధ్యక్షులు, ధర్మకర్త, నిర్మాణ కర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. స్వాతి రోజు ఉదయాన్నే తులసి దళాలతో అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరుగుతాయని అలాగే అన్నప్రసాద వితరణ జరుగుతుందని ఆయన తెలియజేశారు. కావునా భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని స్వామివారి కృపకుపా త్రులు కావాలని ఆయన తెలిపారు. అలాగే కొంత మంది నరసింహస్వామి దేవస్థానం పేరు మీద ధూపదీప నైవేద్యం కొరకు దరఖాస్తు చేసినట్లు తెలిసందనా న్నరు. మళ్లీ వారు ఆ దరఖాస్తును వెనక్కు తీసుకున్నారని ఇప్పుడు మళ్లీ ఇంకొకరు దరఖాస్తు చేసినట్లు తెలిసిందని ఆ విధంగా చేస్తే చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని ఆయన తెలిపారు. ఎవరి దేవస్థానం పరిధిలో వారు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.

# నిమ్మ సాగులో మేలైన యాజమాన్య పద్దతుల పై అవగాహన

**బనగానపల్లె, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలో గల యాగంటిపల్లె కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ మండలం మర్రిపల్లె గ్రామంలో హరిజన ఉపప్రణాళికలో భాగంగా నార్మ్ హైదరాబాద్ వారి సహకారంతో నిమ్మ పంట పై క్షేత్ర దినోత్సవం సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ధనలక్ష్మి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్ట్ ధనలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయంలో నైపుణ్యాలను పెంచుకోని పెట్టుబడి తగ్గించుకోవాలని తద్వారా కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని ఆమె సూచించారు. చినీ, నిమ్మ పంటల్లో రైతులు ఎదుర్కొంటున్న వేరుకుళ్లు మరియు పోషకాల లోపాల నివారణ పై శాస్త్రీయ పద్దతులు అవలంభించి పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. సరైన సమయంలో ఎరువులు, నీటి యాజమాన్యం చేపట్టాలని ఆమె సూచించారు. ఉద్యాన శాస్త్రవేత్త ఆదినారాయణ, సస ్యరక్షణ శాస్త్రవేత్త బాలరాజు, భూవిజ్ఞాన శాస్త్రవేత్త రమణ్యాలు మాట్లాడుతూ నిమ్మలో మన ప్రాంతానికి అనువైన రకాలు, చేపట్టాల్సిన నీటి యాజమాన్య పద్దతులు పూత మరియు పిందె రావడానికి అలాగే కొమ్మ కత్తిరింపుల పై యాజమాన ్య పద్దతులను ఆయన వివరించారు. నిమ్మలో వచ్చే చీడపీడలైన గజ్జి తెగులు, వేరుకుళ్లు, రసం పీల్చే పురుగుల సమగ్ర సస్యరక్షణ చర్యల పై వారు అవగాహన కలి ్పంచారు. నిమ్మలో బోరాన్, జింక్ లోప లక్షణాలు మరియు యాజమాన ్యం పై అవగాహన కలి ్పంచారు. భూసార ఆధారిత ఎరువుల యాజమాన్యం పై వివరిస్తూ రైతులు కనీసం మూడు సంవత్సరాలకు ఒకసారి మట్టి పరీక్షలు చేయించుకోవాలని వారు సూచించారు. అనంతరం ప్రస్తుతం పంటల్లో ఎదుర్కొంటున ్న సమస్యల పై చర్చ కార ్యక్రమం నిర్వహించి తగిన సలహాలు, సూచనలు వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు రమణయ్య, బాలరాజు, ఆదినారాయణ, రవిగౌడ్, శ్రీధర్, ఆళ్లగడ్డ ఉద్యాన అధికారి, మర్రిపల్లె, కోటకందుకూరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

